

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## గ్రేటర్ హైదరాబాద్





శుక్రవారం 21 ఫిబ్రవరి 2025 పేజీలు 12


# జీహెచ్ఎంసీకి 700 కోట్లు

● స్టాండింగ్ కమిటీలో 15 అంశాలు, 6 టేబుల్ ఐటమ్‌లకు కమిటీ ఆమోదం ● ప్రభుత్వం జీహెచ్ఎంసీకి 700 కోట్లు విడుదల చేయడంపై కృతజ్ఞతలు తెలిపిన కమిటీ సభ్యులు ● ఎస్టేట్స్‌లో వస్తున్న ఆదాయం, ఆస్తుల వివరాలను అందించాలి




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) :జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూం లో గురువారం 8వ స్టాండింగ్ కమిటీ సమావేశం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది.ముఖ్యంగా జీహెచ్ఎంసీలో వివిధ రహదారుల విస్తరణ, మల్టీలెవల్ ఫ్లైఓవర్స్ నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వ అనుమతి కొరకు కార్పొరేషన్ ద్వారా సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం తెలిపింది. కమిటీ సమావేశంలో 15 అంశాలు, 6 టేబుల్ ఐటమ్ లకు సభ్యులు ఆమోదించినట్లు మేయర్ తెలిపారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... స్టాండింగ్ కమిటీ సమావేశాలు అన్ని కూడా ఆరోగ్యకరమైన స్నేహపూరిత వాతావరణంలో జరిగాయని, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేసుకున్నామని, అందుకు పూర్తి స్థాయిలో స్టాండింగ్ కమిటీ సభ్యులందరూ సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం జీహెచ్ఎంసీ అభివృద్ధికి ఈ సంవత్సర కాలంలో 700 కోట్ల రూపాయాలు విడుదల చేసిందని తెలిపారు. రూ. 700 కోట్ల నిధులను విడుదల చేసిన ప్రభుత్వానికి స్టాండింగ్ కమిటీ సభ్యులందరూ కృత్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ క్రీడా ప్రాంగణాల పై సంబంధిత అధికారులు పూర్తి పర్యవేక్షణ చేసి జీహెచ్ఎంసీకి ఆదాయం సమకూరేలా చర్యలు చేపట్టాలని కోరారు. అత్యధికంగా ఆదాయం వస్తున్న క్రీడా ప్రాంగాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ... అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో ప్రజల కోసం పనిచేయాలని అన్నారు. సభ్యులందరితో కలిసి పనిచేయడం తనకు ఒక మంచి అనుభవమని పేర్కొన్నారు. నగర అభివృద్ధిలో భాగంగా రోడ్ల విస్తరణ, జంక్షన్లు, పార్కులు, క్రీడా ప్రాంగణాల

మిగతా 2లో

# పెండింగ్‌లో ఉన్న పనులన్నీ పూర్తి చేస్తాం

## పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పెండింగ్ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేస్తామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.గురువారం మాదాపూర్ డివిజన్ పరిధి ఆదిత్య నగర్ కాలనీవాసులు వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు.కొన్ని చోట్ల రోడ్లు,భూగర్భ డ్రైనేజీ పనులు చేయలని,వీధి దీపాల సమస్య తీవ్రంగా ఉందన్నారు.తాగునీరులో లో ప్రెషర్ తో ఇబ్బంది తలెత్తుందని దీనిపై చర్యలు తీసుకోవాలని ఆదిత్య కాలనీ వాసులు కోరారు.దీంతో స్పందించిన ఎమ్మెల్యే గాంధీ అసంపూర్తి పనులు పూర్తి చేస్తామని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఆదిత్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ మహమ్మద్ ఖాసీం, వైస్ ప్రెసిడెంట్ లియాకత్, సెక్రెటరీ మొయిజ్, బాబు మియా, మహమ్మద్ అమీర్, మహమ్మద్ అష్రాఫ్, మహమ్మద్ ఫజల్, షేక్ అస్లాం మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

## మాజీ మంత్రి తలసాని



సనత్ నగర్,మేజర్ న్యూస్: సనత్ నగర్ నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి తాను కృాఎషి చేస్తున్నానని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.సనత్ నగర్ డివిజనులో గురువారం ఆయన పర్యటించారు.ఎమ్మెల్యేతో పాటు వివిధ శాఖల అధికారులు ఉన్నారు. బల్కంపేట గ్రేవ్ యార్డ్ వద్ద డీసీఎం పార్కింగ్, ఎస్ఆర్టీ భగత్ సింగ్ పార్కు ప్రాంతంలో సీవరేజీ లైను రీమోడలింగ్ అంశాల పరిష్కారానికి అధికారులను ఆదేశించారు.అదే ప్రాంతంలో రూ.20లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.స్థానికులకు త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలని జలమండలి అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సేవలో ఉన్నందుకే తనకు ప్రజలు హ్యాట్రిక్ విజయాన్ని అందించారన్నారు.వారి నమ్మకం నిలబెట్టుకునేలా తాను ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నానని స్పష్టం చేశారు.2014 సంవత్సరం తర్వాతనే సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో అనేక అభివృాఎద్ధి పనులను చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించినట్లు వివరించారు.రోడ్లను ఎంతో అద్భుతంగా అభివృాఎద్ధి చేశామని,పార్క్ లను కూడా అభివృాఎద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన విషయాన్ని గుర్తుచేశారు

మిగతా 2లో

# మహిళా సాధికారతతోనే ఆర్థిక పరిపుష్టి

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : మహిళా సాధికారతతోనే ఆర్థిక పరివుష్టి అని, ఆడపిల్లల బంగారు భవిష్యత్తు, ఆర్థిక సాధికారతకై పనిచేస్తున్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ యాజమాన్యానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అభినందనలు తెలిపారు. గురువారం బహదూర్ పల్లిలోని కెఎం.పాండు ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కాలేజ్ ఆవరణలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మలబార్ నేషనల్ స్కాలర్షిప్ ప్రోగ్రాం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై 337 మంది విద్యార్థినిలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున 26.72 లక్షల రూపాయల విలువగల స్కాలర్ షిప్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రపంచాన్ని

మిగతా 2లో

# గత పాలకుల నిర్లక్ష్యం - అప్పులతో కుదేలయిన తెలంగాణ

- నాయకుల అహంభావాన్ని ప్రజలు ఎక్కువ కాలం సహించలేరు
- అధికారం కోసం స్థాయికి మించి హామీలు మంచి పద్ధతి కాదు
- అభివృద్ధి సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం నాయకుల లక్ష్యంగా ఉండాలి - నేనే రాజు నేనే మంత్రి అహంభావం వీడాలి
- డి.సి.సి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃసంక్షేమ పథకాల పేరుతో లక్షల కోట్ల రూపాయలు పంచినా కూడా ఎందుకు ఓడిపోయామో అర్థం కాలేదంటు ఐదేళ్లు తిరగకుండానే వాపోవాల్సిన పరిస్థితి నేడు సమాజంలో ఉంది. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బంధు, దళిత బంధు, డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు లాంటి సంక్షేమ పథకాలు అమలు చేసినా కూడా అవేవి తెలంగాణ సాధించిన అంటూ విర్ర వీగిన మాజీ ముఖ్యమంత్రిని ఓటమి కోరల నుంచి కాపాడలేక పోయాయని డి.సి.సి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్‌గౌడ్ అన్నారు. తెలంగాణ ఓటర్లు పిచ్చోళ్లు కాదని, డబ్బులు పంచితే ఓట్లు రాలుతాయి అనే భావన నుంచి పాలకులు మారాలని ఆయన హితవు పలికారు. గత పాలకుల వైఫల్యాల మూలంగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అప్పులతో కుదేలయిందని వెంకటేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. నాయకుల అహంభావాన్ని ప్రజలు ఎక్కువ కాలం సహించబోరని ఆ దిశగా రాజకీయ నాయకులు, పాలకులు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ముందుకు సాగాలని వనస్థలిపురంలో జరిగిన సమావేశంలో బొంగు వెంకటేష్‌గౌడ్ ఆకాంక్షించారు. కేవలం సంక్షేమ పథకాలే ఓట్లు రాల్చవని, తాజాగాజరిగిన డిల్లీ ఎన్నికల ఫలితాల రూపంలో మరోసారి రుజువయిందన్నారు. అభివృద్ధికి, సంక్షేమానికి మధ్య సమతుల్యం లేకపోవడమే అసలు సమస్య అని ఈ విషయాన్ని అర్థం చేసుకో లేకపోవడం వలన రాజకీయ పార్టీలు అతడు కంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్లుగా ఒక దాన్ని మించి మరొకటి విచక్షణ రహితంగా హామీలు ఇచ్చుకుంటూ పోతున్నాయని, ఈపథకాల అమలుకు దొడ్డిదోవన కార్పోరేషన్ల పేరుతో లక్షల కోట్లు అప్పులు తెస్తున్నారని, బడ్జెట్‌అప్పులను మాత్రమే లెక్కల్లో చూపుతూ బడ్జెట్ అప్పుల్ని దాచేసి మాయచేసే ప్రయత్నం ప్రభుత్వాలు చేస్తున్నా యని ఇది మంచి పద్ధతి కాదని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి మృగ్యమై అప్పు లు మాత్రమే మిగలపడంతో అప్పుల తాలూకు అసలు వడ్డీలు కట్టే దారి తెలియక ప్రభ్యు భూములు, ఆస్తులు తాకట్టు పెట్టి తెగ నమ్మే దుస్థితికి ప్రభుత్వాలు దిగజారే పరిస్థితి హేయమైన చర్య అన్నారు. గత ప్రభుత్వంలోని పాలకులు కేసీఆర్ సర్కార్ భూముల విక్రయాలు చేపట్టడం, ఓఆర్ఆర్ ను 30 ఏళ్ల పాటు ఒక ప్రైవేట్ సంస్థకు కేవలం 7 వేల కోట్లకు లీజుకు కట్టబెట్టడం అందరికి తెలిసిన విషయం అని, గత పాలకుల వైఫల్యాల మూలంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కుదేలయిందని తెలిసినా కూడా ప్రత్యర్థి పార్టీలు మరిన్ని హామీలు గుప్పించి అధికారంలోకి రావడం వాటిని నెరవేర్చే మార్గాలు కనిపించక నానా తిప్పలు పడుతుండడం అసలు విషాదం అన్నారు. సంక్షేమ పథకాలే తమను మళ్లీ అధికారంలో కూర్చోబెడతాయని చాలా మంది రాజకీయ నాయకులు విశ్వసిస్తారు కానీ, సంక్షేమం అభివృద్ధి పథకాలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దాటినా ప్రమాదమేనని ప్రజలు విశ్వసించరన్నారు. సంక్షేమానికి అభివృద్ధి తోడైన సందర్భాల్లో మాత్రమే అధికారంలో ఉన్న పార్టీకి మరో అవకాశాలు ఇస్తారని ఇలాంటి సంఘటనలు చాలా సందర్భాల్లో వెల్లడయిందని బొంగు వెంకటేష్‌గౌడ్ వివరించారు. డబ్బుకన్నా బలమైన ఆశ కోసం సానుభూతి వంటి భావోద్వేగాలు ఎన్నికల సమయంలో ప్రజల ఆలోచన ధోరణిపై ప్రధానంగా ప్రభావం చూపుతాయన్నారు. ఓటర్లు విజ్ఞులు, అన్నికోణాల్లో అలోచిస్తారు అనే ఆలోచనతో పాలకులు, రాజకీయ పార్టీలు వ్యవహరించాలని, కేవలం విచ్చల విడిగా హామీలిచ్చే పథకాలు గెలిపిస్తాయనే అహంభావ ధోరణి నుంచి దూరం కావాలని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం పాలక ప్రభుత్వాలు ముందుకు సాగాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నాయకులు నిత్యం ప్రజల్లో ఉండాలని తద్వారా ప్రజల మన్ననలు పొందవచ్చని బొంగు వెంకటేష్‌గౌడ్ విశ్లేషించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**మొదటి పేజీ తరువాయి :**తాను నిరంతరం ప్రజల మధ్యనే ఉంటానని, ప్రజల అవసరాలను గుర్తెరిగి అందుకు అనుగుణంగా అభివృాఎద్ధి పనులు చేపడుతూ వస్తున్నానని చెప్పారు.ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి,జిహెచ్ఎంసీ డీసీ రజనీకాంత్,ఈఈ వెంకటేశ్వర్ రెడ్డి,డీఈ వాసుదేవ రెడ్డి,జలమండలి జీఎం హరిశంకర్,ఏఎంఓహెచ్ చంద్రశేఖర్ రెడ్డి,టౌన్ ప్లానింగ్ అధికారి మన్సూర్,స్ట్రీట్ లైట్ డీఈ కిరణ్మయి,ఉద్యానవన అధికారి జ్యోత్స్న,బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి,నాయకులు ఖలీల్, శేఖర్,జమీర్,ఫాజిల్,నోమన్,వసీం,పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతోనే ఆర్థిక పరిపుష్టి

**మొదటి పేజీ తరువాయి :**

మార్చే అత్యంత శక్తివంతమైన సాధనం విద్య అని, ఆడపిల్ల విద్యాభివృాఎద్ధితోనే కుటుంబం ఆర్థిక పరిపుష్టిని సాధిస్తుందని నమ్మి ఆడపిల్లల విద్యకై జాతీయ స్థాయి స్కాలర్ షిప్ కార్యక్రమాన్ని మహిళల సాధికారతకై మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 95,000 మందికి స్కాలర్ షిప్పులను అందించడం జరిగిందన్నారు.నేడు మరో మారు మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలోని 337 మంది విద్యార్థినులకు 26.72 లక్షల రూపాయలను స్కాలర్ షిప్ రూపంలో అందించడం అత్యంత అభినందనీయమని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ఆడపిల్లల విద్యాభివృాఎద్ధికై మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు చేపట్టే ప్రతి కార్యక్రమానికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ జోనల్ హెడ్ షణీబ్.కె, కూకట్ పల్లి స్టోర్ మేనేజర్ మహమ్మద్ ఇర్ఫాన్, కె.పి.హెచ్.బి స్టోర్ మేనేజర్ శ్రీనివాస్. కెఎన్, మార్కెటింగ్ హెడ్ రాకేష్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జాయిన్ సెక్రెటరీ డాక్టర్ ఆర్. జోత్స్న రాణి, కుత్బుల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ, ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ షేక్ మైమూన్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ నాగేంద్రరావు, కూకట్పల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ వెంకటయ్య, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ మాజీ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీకి 700 కోట్లు

**మొదటి పేజీ తరువాయి :**



అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఆయా అభివృద్ధి పనులకు గాను ప్రతి జోన్ కు 25 కోట్ల చొప్పున నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. జీహెచ్ఎంసీకి సంబంధించిన ఆస్తుల వివరాలు, వాటి పై వస్తున్న ఆదాయ వివరాలను అందించాలని ఎస్టేట్ అడిషనల్ కమిషనర్ అశోక్ సామ్రాట్ కు కమిషనర్ సూచించారు. జీహెచ్ఎంసీకి సంబంధించిన ఆస్తులన్నింటినీ కాపాడేలా డిజిటలైజ్ చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మహమ్మద్ ముజాఫర్ హుస్సేన్, ఫాహెద్ బిన్ అబ్దుల్ సమద్ బిన్ అబ్దత్, మహమ్మద్ ఖాదిర్, పొడవు అర్చన, మహమ్మద్ నజీర్ ఉద్దీన్, గౌస్ ఉద్దీన్ మహమ్మద్, మహమ్మద్ రషీద్ ఫరాజుద్దీన్, సబీహా బేగం, ఆవుల రవీందర్ రెడ్డి, కంది శైలజ, అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, నళిని పద్మావతి, గీతా రాధిక, చంద్రకాంత్ రెడ్డి, సత్యనారాయణ, సుభద్రాదేవి, అశోక్ సామ్రాట్, అలివేలు మంగతాయారు, పంకజ, యాదగిరి రావు, రఘు ప్రసాద్, ఈ.ఎన్.సి భాస్కర్ రెడ్డి, సీ.ఈ కోటేశ్వరరావు, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అపూర్వ్ చౌహాన్, అనురాగ్ జయంతి, రవికిరణ్, వెంకన్న, ఉపేందర్ రెడ్డి, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, చీఫ్ ఎగ్జామినర్ (అకౌంట్స్) వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.**స్టాండింగ్ కమిటీలో ఆమోదించిన అంశాలు:**1. హెచ్-సిటీ కింద కేబీఆర్ పార్కు క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ వద్ద 30 మీటర్లు, 36, మరియు 66 మీటర్ల వెడల్పుతో రోడ్డు విస్తరణ, మల్టీ లెవల్ ఫ్లైఓవర్ నిర్మాణాల కోసం 18 ఆస్తుల సేకరణకు ప్రభుత్వ అనుమతి కోసం కార్పొరేషన్ ద్వారా సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం. 2. హెచ్-సిటీ కేబీఆర్ పార్కు జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ జంక్షన్ వద్ద రోడ్డు విస్తరణ 36 మీటర్లు, 40.5, మరియు 45 మీటర్ల వెడల్పుతో మల్టీ లెవల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి 47 ఆస్తుల సేకరణకు ప్రభుత్వ అనుమతి కోసం కార్పొరేషన్ ద్వారా సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.3. హెచ్-సిటీ కింద కేబీఆర్ పార్కు ముగ్దా జంక్షన్ వద్ద 30 మీటర్లు, 36 మీటర్ల వెడల్పుతో రోడ్డు విస్తరణ, మల్టీ లెవల్ ఫ్లైఓవర్ నిర్మాణాల కోసం 40 ఆస్తుల సేకరణకు ప్రభుత్వ అనుమతి కోసం కార్పొరేషన్ ద్వారా సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.4. అక్టోబర్, 2024 నుండి డిసెంబర్ 2024 వరకు జిహెచ్ఎంసి కి సంబంధించిన ఆదాయ, వ్యయాలను సమాచారం నిమిత్తం కమిటీ సమర్పించడం.5. శేరిలింగంపల్లి జోన్ యూసుఫ్ గూడ సర్కిల్ బోరబండ లోని స్లమ్ ఏరియా నిరుద్యోగ యువత, నిరుపేద మహిళలకు సీ.ఎస్.ఆర్ కింద లైట్ హౌస్ కమ్యూనిటీ ఫౌండేషన్ వారి సొంత నిధులతో సెంటర్ ఫర్ స్కిల్లింగ్ అండ్ లవ్లీ హుడ్ ప్రోగ్రాం ద్వారా శిక్షణలు నిర్వహించుటకు ఒక సంవత్సర కాలం పాటు బోరబండ జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్ ను స్వాధీనం చేయుటకు అనుమతిస్తూ సంబంధిత ఏజెన్సీ తో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఎం.ఓ.యు చేయుటకు కమిటీ ఆమోదం.6. బండ్లగూడ మండలం కందికల్ గ్రామంలో మిధాని బస్ స్టేషన్, బస్ డిపో నిర్మాణం కోసం టీ.జీ.ఎస్.ఆర్టీసీ కి కేటాయించిన 5.37 ఎకరాల ప్రభుత్వ భూమికి ఎన్.ఓ.సి జారీ చేయుటకు జీహెచ్ఎంసీకి సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.7. బుద్ధ భవన్ లో నాలుగో అంతస్తు ఏ బ్లాక్ లో గల తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ లీజు వ్యవధి తదుపరి రెండు సంవత్సరాలు పొడిగింపునకు (19-07-2023 నుండి 18-07-2025 వరకు) మరియు అద్దె పెంపునకు కమిటీ ఆమోదం.8. అల్విన్ ఎక్స్ రోడ్ మియాపూర్ నుండి హఫీజ్ పేట్ ఫ్లైఓవర్ వరకు ప్రతిపాదిత 24 మీటర్ల రోడ్డును 60 మీటర్ల విస్తరణ మార్చుటకు 132 ఆస్తుల సేకరణకు కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ అనుమతికి సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం. 9. హెచ్-సిటీ కింద ఖాజాగూడ జంక్షన్ వద్ద మల్టీలెవల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి సవరించిన జంక్షన్ ఇంప్రూవ్ మెంట్ ప్రణాళిక మేరకు 10 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.10. రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ లో భాగంగా రోడ్ నెం.82 నుండి ఫిల్మ్ నగర్ మీదుగా ఏబీఎన్ రోడ్డు వరకు 24 మీటర్ల రోడ్డు వెడల్పునకు 13 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.11. గాజుల రామారం హనుమాన్ దేవాలయం కైసర్ నగర్ నుండి మిథిలా నగర్ జీహెచ్ఎంసీ పరిధి వరకు 30 మీటర్ల రోడ్డు వెడల్పునకు 40 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.12. హెచ్-సిటీ కింద ఐఐఐటీ జంక్షన్ వద్ద ప్రతిపాదిత మల్టీలెవల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి రీవైజ్డ్ జంక్షన్ ఇంప్రూవ్ మెంట్ ప్లాన్ కొరకు 65 మీటర్లు, 36 మీటర్ల రోడ్డు అభివృద్ధి 21 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం. 13. రంగేలి కిడికి ఎక్స్ రోడ్ నుండి ఇమ్మా-ఈ-ఖాసీం అలావా వరకు ప్రతిపాదిత 12 మీటర్ల రోడ్డు అభివృద్ధి కొరకు 76 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.14. గోపన్ పల్లి అపర్ణ హిల్స్ నుండి వట్టినాగుల పల్లి విలేజ్ రోడ్ వరకు ప్రతిపాదిత 30 మీటర్ల రోడ్డు అభివృద్ధికి 4 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.15. మిధాని బస్టాప్ నుండి మాజిద్ ఈ గులాం హౌస్ వరకు 12 మీటర్ల రోడ్డు అభివృద్ధిలో భాగంగా 38 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం. **టేబుల్ ఐటమ్స్:** 1. జూబ్లీహిల్స్ లోని బంజారా భవన్ నుండి బంజారా చెరువు వరకు వరద నీటి కాలువ ను నిర్మించుటకు రూ.22.17 కోట్లు మంజూరికి కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.2. ఎల్బీనగర్ జోన్ ఉప్పల్ సర్కిల్ చిలుకానగర్ వివేకానంద విగ్రహం నుండి కావేరి నగర్ కల్వర్ట్ వరకు రూ. 6 కోట్ల వ్యయంతో 100 మిల్లీ మీటర్ డయా పైప్ లైన్ నిర్మించుటకు పరిపాలన అనుమతికి కమిటీ ఆమోదం.3. ఈ-ఆఫీస్ అప్లికేషన్ పనులకు మెస్సర్స్ రైల్ టెల్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ కు మూడు సంవత్సరాల కాలానికి గాను రూ. 3,09,79,068 చెల్లించుటకు పరిపాలన అనుమతికి కమిటీ ఆమోదం.4. జీహెచ్ఎంసీ పరిధిలో 1600 కొత్త సిసిఎంఎస్ బాక్స్ ల కొనుగోలుకు గాను మెసర్స్ సద్రేస్ ఏజెన్సీ కు కేటాయించిన పనికి గాను రూ. 2,26,52,224 లకు అడ్మినిస్ట్రేషన్ సాంక్షన్ మరియు రాటిఫికేషన్ కు కమిటీ ఆమోదం. 5. ప్రగతి నగర్ నుండి వయా ఎల్లమ్మ బండ మహదేవపురం వెటర్నరీ హాస్పిటల్ వరకు ప్రతిపాదిత 30 మీటర్ల లింక్ రోడ్ కొరకు 8 ఆస్తుల సేకరణకు కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.6. దారుసలాం నుండి చక్నావాడి కల్వర్ట్ వరకు ఆర్.సి.సి బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి రూ. 740 లక్షల అంచనా వ్యయానికి పరిపాలన అనుమతి కొరకు కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ కమిటీ ఆమోదం.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో ఘనంగా పాదపూజ ఫ్యామిలీ బ్లూమ్ మహోత్సవం

- విద్యార్థులకు విద్యతో పాటు సంస్కృతి సంప్రదాయాలు ఎంతో అవసరం
- శ్రీ చైతన్య దిల్‌సుఖ్‌నగర్ ఏ.జి.యం టి. సతీష్
- విద్యార్థులు సీనియర్ల అనుభవాలను, సద్గుణాలను అలవర్చుకోవాలి: ప్రిన్సిపాల్ గోదాదేవి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవిద్యార్థులు చదువుతో పాటు సంస్కారం అలవర్చుకున్నపుడే జీవితానికి సార్ధకత లభిస్తుందని దిల్‌సుఖ్‌నగర్ జోన్ శ్రీ చైతన్య పాఠశాల ఏ.జి.యం టి సతీష్ తెలిపారు. నాగోల్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం భారతీయ సంస్కృతి,
సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా వేడుకగా పాదపూజ ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏ.జి.యం టి . సతీష్, ఆర్. ఐ వెంకట్‌రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ రఘు వంశీ, ప్రైమరీ అకాడమిక్ కో ఆర్డినేటర్ కామేశ్వరిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ.జి.యం సతీష్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థలు విధ్యార్ధులకు విద్యతో పాటు నైతిక విలువలు, వినయ విధేయతలు పెంపొందించే విధంగా సంస్కృతి సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తుందన్నారు. బాల్యంలోనే విధ్యార్ధులు: సగుణాలు పెంపొందించుకోవాలనే సంకల్పంతో ఇలాంటి కార్యక్రమాలు శ్రీ చైతన్యలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు అభినందనలు, విధ్యార్ధులకు దీవెనలను అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోదాదేవి మాట్లాడుతూ నేటి తరం విధ్యార్ధులు పూర్వతరం విధ్యార్ధుల నుండి అనుభవాలను మంచి గుణాలను అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు గురువుల యొక్క ప్రాధాన్యతను , విధ్యార్ధులు తల్లిదండ్రుల పట్ల ప్రదర్శించవలసిన తీరును ప్రిన్సిపాల్ గోదాదేవి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.జి.యం సతీష్, ఆర్. వెంకట్‌రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ రఘువంశీ, ప్రైమమరీ కో ఆర్డినేటర్ కామేశ్వరి, ప్రిన్సిపాల్ గోదాదేవి, డీన్ చైతన్య, ప్రైమరీ ఇన్‌చార్జ్ సుధారాణి, ప్రిప్రైమరీ ఇన్‌చార్జ్ సురేఖ, తల్లింద్రులు, విధ్యార్ధులు పాల్గొన్నారు.

# 22న లక్ష్య కూచిపూడి రంగప్రవేశం



ముషీరాబాద్/ రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :తెలంగాణ సంగీత నాటక అకాడమి అధ్యక్షురాలు, అభినయ తపస్వి డా. అలేఖ్య పుంజాల శిష్యురాలు లక్ష్య రాచప్రోలు కూచిపూడి రంగప్రవేశం త్రిష్ణ కూచిపూడి డ్యాన్స్ అకాడమి ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ సాయంత్రం 6.45 గంటలకు రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు తలిదండ్రులు ప్రొఫెసర్ ఇ. సుధారాణి, ఆర్. రవికుమార్ తెలిపారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన లక్ష్య ప్రస్తుతం ఇండోర్ ఐఐటి లో స్పేస్ ఇంజనీరింగ్ లో ఎం.టెక్., చేస్తున్నారు. నాట్యంపై మక్కువతో తన 10వ యేట త్రిష్ణ కూచిపూడి డ్యాన్స్ అకాడమీ లో చేరి డా. అలేఖ్య పుంజాల శిష్యురాలుగా గుర్తింపు పొందారు. అలేఖ్య పుంజాల ప్రదర్శించిన రుద్రమదేవి, మండోదరి కూచిపూడి నృత్యరూపకాలలో లక్ష్య రాచప్రోలు విభిన్న పాత్రలు పోషించి రాష్ట్ర జాతీయ స్థాయి వేదికలపై ప్రదర్శనలు ఇచ్చారు. లక్ష్య కూచిపూడి రంగప్రవేశం తిలకించి ఆశీర్వదించేందుకు తెలంగాణ సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పూర్వ మంత్రి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డా. జె. గీతారెడ్డి, కేంద్ర సంగీత నాటక పురస్కార గ్రహీత ప్రతిభ ప్రహ్లాద్, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన పాల్గొంటారు. కళాప్రియులు పెద్ద ఎత్తున హాజరై ఆశీస్సులు అందించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# గీతం అధ్యాపకుడు రవి హనుమంతుకు డాక్టరేట్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని టెక్నాలజీ విభాగం పరిశోధక విద్యార్థి, మెకానికల్ ఇంజనీరింగ్ అధ్యాపకుడు రవి హనుమంతు డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'వివిధ ఆపరేటింగ్ పారామితులలో టెర్నరీ ఇంధనంతో ఇంధనంగా ఉన్న ఆర్ సీసీఐ ఇంజిన్ ప్రవర్తన, వ్యాయామ విశ్లేషణ మెరుగుదల' అనే అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. రవి హనుమంతు పరిశోధన అధ్యయనం ప్రకారం, అధునాతన దహన చాంబర్ డిజైన్ తో పాటు, టెర్నరీ ఇంధన మిశ్రమాలు, మెరుగుదల చేసిన ఇంజెక్షన్ పారామితులను ఉపయోగించి, ఆర్ సీసీఐ ఇంజిన్లు ఇంజిన్ సామర్థ్యాన్ని పెంచడానికి, ఉద్గారాలను తగ్గించడానికి స్థిరమైన విధానాన్ని అందిస్తాయి. ఇది వాటిని సాంప్రదాయ డీజిల్ ఇంజిన్ లకు ఆచరణీయమైన, ఆశాజకమైన ప్రత్యామ్నాయంగా చేస్తుంది. రవి హనుమంతు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.శ్రీనివాస్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## 'బాహ సే ఇండియా 2025' గ్రాండ్ ఈవెంట్‌కు హైదరాబాద్ ఆతిథ్యం



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ :హైదరాబాద్ ప్రతిష్టాత్మక ఇంజినీరింగ్ పోటీ 'బాహ సే ఇండియా 2025' ఈవెంట్ ఫిబ్రవరి 20-25 వరకు మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని బీవీ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జరగనుంది. 85కు పైగా జట్లు పోటీపడే ఈ మెగా ఈవెంట్‌ను సొసైటీ ఆఫ్ ఆటోమోటివ్ ఇంజినీర్లు (%ూాజు%) మరియు శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. బాహ సే ఇండియా నిర్వాహక కమిటీ అధ్యక్షుడు బాలరాజు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ ఈవెంట్ ఇంజినీరింగ్ విద్యార్థులకు అద్భుత వేదిక అని చెప్పారు. శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి ఆదిత్య విస్సం మాట్లాడుతూ బాహ సే ఇండియా యువ ఇంజినీర్ల ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసే వేదికగా నిలుస్తుందన్నారు. ఈ ఏడాది హైడ్రోజన్ ఎనర్జీపై ప్రత్యేక దృష్టి సారించనుండగా, విజేతలకు రూ. 30 లక్షల బహుమతులు అందించనున్నారు. భారత ప్రభుత్వం అత్యుత్తమ 10 జట్లకు అంతర్జాతీయ పోటీల కోసం రూ. 10 లక్షల ప్రోత్సాహకాన్ని అందజేయనుంది. బీపీసీఎల్ హైదరాబాద్ టెరిటరీ మేనేజర్ శ్రవణ్ కుమార్ ఈ పోటీకి ఇంధన భాగస్వాములుగా మద్దతు అందిస్తున్నామని తెలిపారు. డైవర్సిటీ విభాగంలో దీప్తి సింగ్, సేఫ్టీ విభాగంలో శివకుమార్ సుధాచంద్రన్, మరియు రెనాల్ట్ నిస్సాన్ టెక్నాలజీ, బిజినెస్ సెంటర్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ సిమోనా అడెలినా పోపోవిసీ మహిళా ఇంజినీర్ల ప్రోత్సాహంపై మాట్లాడారు. గ్రావ్టన్ మోటార్స్ వ్యవస్థాపకుడు పరశురామ్ పాకా బాహ సే ఇండియా తన కెరీర్‌కు ఎంతగానో ఉపయోగపడిందని, ఇప్పుడు 'స్టార్ట్-అప్ అంబాసిడర్'గా యువ ఇంజినీర్లకు మార్గదర్శకత్వం వహిస్తున్నట్లు తెలిపారు.

# అంబేద్కర్ వర్శిటీ బి.ఎడ్ (ఓడియల్) అడ్మిషన్ ఫీజు చెల్లింపు చివరి ఫిబ్రవరి 22

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): డా.బి. ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2024-25 సంవత్సరానికి బి.ఎడ్ (ఓడియల్) ప్రవేశ పరీక్ష %-% 2024 లో మొదటి దశ కౌన్సెలింగ్ లో సీటు పొందిన అభ్యర్థులు ఫిబ్రవరి 22వ తేదీ లోపు ఫీజు చెల్లించాలని విద్యార్థి సేవల విభాగం డైరెక్టర్ డా. వై.వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాల కోసం 040-23680333/ 444/ 544 పోన్ నంబర్లలో సంప్రదించాలని,లేదా విశ్వవిద్యాలయ పోర్టల్‌ను www.braouonline.in లేదా www.braou.ac.in సందర్శించాలన్నారు.

# ఎల్ఆర్ఎస్ రాయితీ పట్ల తెలంగాణ రియల్టర్ అసోసియేషన్ హర్షం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :పెండింగ్ లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఫీజులో 25% రాయితీ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్ స్వాగతిస్తుందని ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం నరసయ్య పేర్కొన్నారు. అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ లేఔట్లలోని ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయడం చేసుకోవడానికి ఇది ఒక సదా అవకాశమని ఆయన తెలిపారు. ఆనాటి ప్రభుత్వం తీసుకున్న దుర్మార్గమైన నిర్ణయంతో చిన్న మధ్యతరగతిరియల్టర్లు ఆర్థికంగా ఎంతో నష్టపోయారని, ఈ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఆర్థిక భారాల నుంచి రియల్టర్లు బయటపడటానికి అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. గ్రామపంచాయతీ లేఔట్ యాజమాన్లతో పాటు సేల్ డీడ్ ఉండి దరఖాస్తు చేసుకున్న ప్లాట్ యజమానులు కూడా ఎల్ఆర్ఎస్ చేసుకోవాలని ఆయన కోరారు. తుది గడువును పొడిగించాలి ఎల్ఆర్ఎస్ చెల్లించడానికి తుది గడువును మార్చి 31 గా కాకుండా మరొక నెలపాటు పొడిగించాలని నరసయ్య డిమాండ్ చేశారు. వ్యాపారాలు లేకుండా రియాల్టర్లు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని కొత్త సమయం ఇవ్వడం మూలంగా ఆర్థికంగా వెసులుబాటు చేసుకొని చెల్లించడానికి సమయం కావాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో అసోసియేషన్ నాయకులు కాకునూరు సుధాకర్ ,విక్రం, రాకేష్ ,కృష్ణమూర్తి పాల్గొన్నారు

# మీ ఆరోగ్య వ్యూహంలో జన్యు పరీక్షలు భాగంగా ఎందుకు ఉండాలి అంటే



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఆరోగ్య సంరక్షణ విప్లవాత్మక మార్పులను ఎదుర్కొంటోంది, ఇది శాస్త్రం మరియు సాంకేతికత పురోగమనంతో ముందుకు సాగుతోంది. సాంప్రదాయ వైద్యం ప్రధానంగా లక్షణాలను చికిత్స చేయడంపై దృష్టి పెడుతుంది, కానీ ఇప్పుడు ఖచ్చితమైన మరియు నిరోధక వైద్యంపై మార్పు కనిపిస్తోంది. ఈ మార్పులో జన్యుపరీక్ష కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సందర్భంగా డాక్టర్ అజిత్ సింగ్, అలర్జీ ఆస్తమా , పల్మనాలజిస్ట్, సలహా సభ్యుడు, ఆసియానా హెల్త్ సిస్టమ్స్ మాట్లాడుతూ ఇది వ్యక్తులకు వారసత్వంగా వచ్చిన ఆరోగ్య ప్రమాదాలను అర్థం చేసుకోవడానికి, వ్యక్తిగత చికిత్సా ప్రణాళికలను రూపొందించడానికి, మరియు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే చర్యలు తీసుకోవడానికి సహాయపడుతుంది. జన్యుపరీక్ష అంటే మీ డియన్ఏను విశ్లేషించడం. రక్త నమూనా లేదా ఉమ్మి నమూనా ద్వారా ఈ పరీక్ష నిర్వహించబడుతుంది. ఇది మనిషిలో కొన్ని జన్యుపరమైన మార్పులు లేదా మ్యూటేషన్లు ఉన్నాయా అనే విషయాన్ని గుర్తించ డానికి ఉపయోగపడుతుంది. ఈ పరీక్ష ద్వారా మానవులకు వంశపారంపర్య క్యాన్సర్, అరుదైన జన్యుపరమైన వ్యాధులు, మరియు ఇతర ఆరోగ్య సమస్యల గురించి సమాచారం అందించబడుతుంది.జన్యుపరీక్ష అనగానే క్యాన్సర్ లేదా నరాల వ్యాధుల గురించి మాత్రమే మాట్లాడతాం. కానీ ఇది ఎవరైనా చేయించుకోవచ్చు. ఆరోగ్యంపై ముందస్తుగా చర్యలు తీసుకోవాలని కోరుకునే ప్రతిఒక్కరికీ ఇది ఉపయోగపడుతుంది. జన్యుపరీక్ష మీ ఆరోగ్య ప్రమాదాలను ముందుగా గుర్తించడానికి లేదా మీకు కొన్ని వ్యాధుల ప్రమాదం తక్కువగా ఉందని నిర్ధారించడానికి సహాయపడుతుంది.జన్యుపరీక్ష ద్వారా ఆరోగ్య సమస్యల ముప్పును ముందుగా గుర్తించవచ్చు. దీనివల్ల అదనపు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం లేదా జీవన శైలిని మార్చుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చు.జన్యుపరీక్ష ఫలితాల ఆధారంగా మీ ఆరోగ్య నిపుణులు స్క్రీనింగ్ షెడ్యూల్‌ను రూపొందించవచ్చు. ఉదాహరణకు, మీకు జన్యుపరంగా క్యాన్సర్ ముప్పు ఎక్కువగా ఉంటే, మీరు కుడా చిన్న వయస్సులోనే మామోగ్రామ్ లేదా కాలనోస్కోపీ పరీక్షలు చేయించుకోవచ్చు.కొన్ని జన్యుపరీక్షలు మీరు ఎలాంటి మందులు త్వరగా హరించగలుగుతారు, లేదా మీ శరీరం వాటిని ఎలా స్పందిస్తుందో తెలియజేస్తాయి. దీని ద్వారా వైద్యులు సరైన మందులను సూచించగలరు. మీ ప్రత్యేక జన్యుప్రొఫైల్‌ను బట్టి వైద్యులు మీకు సరిపోయే చికిత్సా విధానాన్ని రూపొందించగలరు.జన్యుపరీక్ష ఫలితాలు మీ భవిష్యత్ సంతతికి ఉన్న ముప్పును అర్థం చేసుకోవడానికి, లేదా ఫర్టిలిటీ %ం% ప్రీ నేటల్ టెస్టింగ్ గురించి అవగాహన కల్పించడానికి సహాయపడతాయి. మీ జన్యుపరీక్ష ఫలితాలను బట్టి సరైన ఆహారం, వ్యాయామ పద్ధతులు, మరియు ఇతర ఆరోగ్య పరిరక్షణ చర్యలను అనుసరించవచ్చు. జన్యుపరీక్ష సమాచారం చాలా సున్నితమైనది. నమ్మదగిన పరీక్ష కేంద్రాలు కఠినమైన భద్రతా ప్రమాణాలను పాటించి, గోప్యతా చట్టాలను అనుసరిస్తాయి.పరీక్షకు ముందు, దాని ప్రభావం, పరిమితులు, మరియు ఫలితాల దుష్ప్రభావాలను పూర్తిగా అర్థం చేసుకోవాలి. జన్యుపరీక్ష ఫలితాలు కొంతమంది కోసం ఉద్వేగపూరితంగా ఉండవచ్చు. కావున, మానసిక ఆరోగ్య నిపుణులను సంప్రదించడం మంచిది. అని అన్నారు

# సమాజాన్ని చైతన్యం చేయటంలో కవుల పాత్ర కీలకం: వి.జగదీశ్వర్ గౌడ్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : సమాజ చైతన్యానికి కవులు, కళాకారుల పాత్ర కీలకమైన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు శేరిలింగంపల్లి రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి ఆధ్వర్యంలో ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమం,కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ. సమాజాన్ని నిత్యం చైతన్యవంతం చేయడానికి కవులు, కళాకారుల రచనలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు . తెలంగాణ రాష్ట్ర సాధనలో కవులు ,కళాకారుల పాత్ర గొప్పదని అన్నారు. ఒక అక్షరం లక్ష మెదళ్ల కదలికని ప్రజాకవి కాళోజీ మాటలు అందరికీ స్ఫూర్తి దాయకం అన్నారు. కదిలేది ,కదిలించేది కవిత్వమని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉన్న కవులు ,కళాకారులకు తమ వంతు సహాయ ,సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల భాగంగా కవిశ్రీ సత్తిబాబు రచించిన ప్రయాణం బాల్యం నుంచి ..అనే కవితా సంపుటిని జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం ఉపాధ్యక్షుడు జేవీ కుమార్ చేపూరి తొలిపలుకులతో సభ ప్రారంభం కాగా ప్రముఖ కవి,రచయిత వసీరా కవితా సంపుటిని సమీక్షించారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ మోటూరి నారాయణరావు సమన్వయంతో ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవీంద్రబాబు అరవా నిర్వాహణలో కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో శేరిలింగంపల్లి కవులు పావనేశ్వరి,నిమ్మగడ్డ సుమ చంద్ర, కొలచనవిజయభారతి సిహెచ్ ఉషారాణి , రావినూతల జగదీశ్వరి,డాక్టర్ రమ్య స్వరూప్ , ముడుంబై మంజుల రాణి, మల్కని విజయలక్ష్మి,, చంద్ర ప్రకాష్ గుప్తా , విశ్వనాథ రెడ్డి , గూండ్ల నారాయణ మాచవోలు శ్రీధర్ రావు, భమిడిపాటి వెంకటేశ్వరరావు, డాక్టర్ గోగు వెంకటేశ్వర్లు ఎం వి చంద్రశేఖర రావు, కవిశ్రీ సత్తిబాబు లు హాజరయ్యారు.. శేరిలింగంపల్లి రచయితల సంఘం కోశాధికారి భీమా శ్రీనివాస్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో. స్థానిక కాంగ్రెస్ నాయకులు యం.రఘునందన్ రెడ్డి, ఉరిటి వెంకట్రావు, ప్రభాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుందిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు వివాహ వేడుకలు, పలు జాతర మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# మైండ్‌స్పేస్ సోషియల్‌లో విశ్రాంతి తీసుకోండి

## కనెక్ట్ చేయండి మంచి సమయాలను ప్రవహించండి

హైదరాబాద్: మేజర్ న్యూస్; మైండ్‌స్పేస్ సోషియల్ మీ సమావేశాలను మరింత మెరుగ్గా చేయడానికి సిద్ధంగా ఉంది! దాని తాజా ఆఫర్‌తో, అతిథులు కేవలం ఛ1499తో మూడు గంటల నిరంతరాయ పోయడం ఆనందించవచ్చు. ఇది స్నేహితులతో కలుసుకోవడానికి, ఒక క్షణం జరుపుకోవడానికి లేదా హడావిడిగా విశ్రాంతి తీసుకోవడానికి సరైన మార్గం.స్థిరపడటానికి, వారి సమయాన్ని వెచ్చించటానికి ఇష్టపడే వారి కోసం రూపొందించబడింది. ఈ అనుభవం క్లాసిక్ ఇష్టమైనవి మరియు సంతకం సామాజిక సేవల మిశ్రమాన్ని అందిస్తుంది. ఇది ఆకస్మిక ప్రణాళిక అయినా లేదా చాలా కాలంగా మీట్-అప్ అయినా, ఈ సమర్పణ అద్దాలు మెరుస్తూనే ఉంటుంది. కథలు ప్రవహిస్తూనే ఉంటాయి. ఎటువంటి నిర్ణీత సమయాలు లేకుండా, అతిథులు వారి సౌలభ్యం ప్రకారం వారి సెషన్‌ను ప్రారంభించవచ్చు, ఇది సోషియల్ యొక్క సంతకం శక్తిని ఆస్వాదించడానికి నిజంగా సౌకర్యవంతమైన మార్గం. ది ఫేమస్ సోషల్ మార్గరీటా వంటి రిఫ్రెష్ సిట్రస్ మిశ్రమాల నుండి ఓల్డ్ స్మోక్ లాగా బోల్డ్, స్మోకీ




పోర్స్ వరకు, మెను ప్రతి మూడ్‌కి కొద్దిగా ఏదో ఒకదాన్ని అందిస్తుంది. ఉల్లాసభరితమైన, ఊహించని రుచులను ఆస్వాదించే వారి కోసం, ట్రిప్ ఆన్ ది డ్రిప్, వాంటాబ్లాక్ అన్వేషించడానికి వేచి ఉన్న కొన్ని సామాజిక ప్రత్యేకతలు. ఎప్పుడు: ప్రతి రోజు అందుబాటులో ఉంటుంది – ఉదయం నుండి సాయింత్రం వరకు స్థలం : మైండ్‌స్పేస్ సోషల్, రహేజా ఐటీ పార్క్, సర్వే నెం.64, గ్రౌండ్ ప్లస్, సమీపంలో, మైండ్‌స్పేస్ జంక్షన్ ఫ్లైఓవర్, హైదరాబాద్, స్థిరపడండి, ఒక గ్లాసు పైకెత్తండి మరియు ప్రతి సిప్ కౌంట్‌ను త్వరపడని సంభాషణలు, చిరస్మరణీయ క్షణాల కోసం రూపొందించిన అనుభవంతో చేయండి.

# ఎమ్మెల్సీ అభ్యర్థి డా. అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకుందాం

## ఉపాధ్యాయ ఎన్నికల ప్రచారంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారతీయ జనతా పార్టీ ఉమ్మడి కరీంనగర్–ఆదిలాబాద్–మెదక్–నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డా. అంజిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్ మండలంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కార్యకర్తల సమీక్షా సమావేశంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రచార సరళిపై కార్యకర్తలకు ఆయన పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల అధ్యక్షుడు నరేష్, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిజెపి ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, పార్టీ నాయకులు శ్రీధర్‌రావు, కాంతారావు, రంగారెడ్డి జిల్లా అర్బన్ సెక్రటరీ పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నూతన దంపతులకు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి ఓల్డ్ సఫిల్ గూడకు చెందిన గౌలీకర్ మహేందర్ లావణ్య దంపతుల ఏకైక కుమార్తె శ్రేయ, నర్సింగ్ రావు అనురాధ దంపతుల ద్వితీయ పుత్రుడు జయకుమార్ వివాహం ఘనంగా జరిగింది. బుధవారం రాత్ర చక్రిపుర క్రాస్ రోడ్ సమీపంలోని శ్రీ కృష్ణ కన్వెన్షన్ లో జరిగిన వీరి రిస్పెషన్ వేడుకకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలి పారు. ఎమ్మెల్యేతో పాటు తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ మల్కాజిగిరి సీనియర్ నేతలు బద్దం పరుశురాంరెడ్డి, రావుల అంజయ్య, మోనార్ భాగ్యానంద్ రావు, వెంకన్న, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య,వంశీ ముదిరాజ్, బుద్ధి నర్సింగ్ రావు, గౌలీకర్ శైలేంధర్, గౌలీకర్ దినేష్ కుమార్ తదితరులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్



చందానగర్,మేజర్ న్యూస్ : తెలంగాణలో కెసిఆర్ మళ్ళీ సీఎం కావాలి అని బీ ఆర్ ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ తిరుమల శ్రీవారిని మొక్కుకున్నట్లు వెల్లడించారు. గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ పాలన పై ప్రజలు ఆగ్రహంతో వున్నారని వెల్లడించారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రేవంత్ విఫలం అయ్యారు అని తెలిపారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రము అభివృద్ధిలో పరుగులు పెట్టింది అన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా కేటీఆర్ చేసి చూపించారని తెలిపారు. కేటీఆర్ కృషితో ఐటీకి కేరాఫ్ గా హైదరాబాద్ మారిందన్నారు.

# కో–ఆప్టెక్స్ ప్రారంభం



ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో కో–ఆప్టెక్స్ బట్టల షాపును పలువురు ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్



: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యక్తిగత సహాయకులు పురుషోత్తం రెడ్డి కుమార్తె వివాహానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.... మేజర్ న్యూస్ దుందిగల్

# రెండవ ఏఎన్ఎంల సమస్యల పరిష్కారానికి కమిషనర్ హామీ

**- తాత్కాలికంగా సమ్మె విరమించిన ఎఎన్ఎంలు వెల్లడించిన ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ**




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తమ సమస్యల పరిష్కరించాలని నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంలు, యూనియన్ (ఏఐటియుసి) నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్. వి.కర్ణన్ తో జరిగిన చర్చల లలో వారి సమస్యల పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ మేరకు, తాత్కాలికంగా సమ్మెను విరమణ చేసినట్లు ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ వెల్లడించారు. కోఠి లోని కమీషనర్ కార్యాలయం లో జరిగిన చర్చల అనంతరం రెండవ ఏఎన్ఎం లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... పోస్టుల పెంపు కొరకు పిహెచ్సి లలో ఓపిఏఎన్ఎం , అర్బన్ పిహెచ్సిలలో రెగ్యులర్ ఏఎన్ఎం ల పోస్టులను మంజూరు చేసే విషయమై ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడి సాధ్య అసాధ్యాలను వెల్లడిస్తామని తెలియజేశారన్నారు. పరీక్ష రాయటానికి అర్హతలేని రెండవ ఏఎన్ఎంలకు రిటైర్మెంట్ బెనిఫిట్, 100% గ్రాస్ శాలరీ నీ అమలు చేయడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని వెల్లడించినట్లు ఆయన తెలిపారు. గత కొంతకాలంగా పెండింగ్లో ఉన్న ఏడు నెలల పిఆర్సి బకాయిలను, సబ్ సెంటర్ అద్దె బకాయిలను మార్చి 31 తారీకు లోపు చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. సమస్యల పరిష్కరించడానికి చివరి అవకాశం గా తాము సమ్మెను ఎంచుకున్నామే తప్ప సమ్మె చేయడం తమ ఉద్దేశం కాదన్నారు. నిర్దిష్టమైన ప్రకారం పని చెప్పకుండా ఎవరు విధులకు హాజరు కాకపోయినా ఆ విధులను సెకండ్ ఏఎన్ఎంలకే అప్పజెప్పడం కారణంగా వారు పని ఒత్తిడికి గురవుతున్నారన్నారు. దాదాపు 38 రకాల రికార్డులను రాయడంతో పాటు ఆన్లైన్ కూడా చేయాల్సి రావడంతో పని ఒత్తిడి పెరిగిపోయి వారు అనారోగ్యానికి గురవుతున్నట్లు ఆయన కమిషనర్ కు వివరించగా పని ఒత్తిడి తగ్గించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. గత కొంతకాలంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోస్టుల పెంపు, 100% గ్రాస్ శాలరీ, పరీక్షకు అర్హతలేని 10 లక్షల లైఫ్ టైం గా డ్యూటీ, పిఆర్సి బకాలను తక్షణమే విడుదల చేయాలని చేస్తున్న పోరాటానికి ప్రభుత్వం దిగివచ్చి అంగీకరించడం హర్షించదగ్గ విషయమని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జక్కుల పద్మ బోయిని శ్యామల ఉపాధ్యక్షులు తన్వీర్ సుల్తానా, రత్నకుమారి, జయమ్మ , గిరిజా రెడ్డి, , సహాయ కార్యదర్శులు గీతా రాణి, పార్వతి, సంధ్యారాణి, గోపమ్మ , కృష్ణవేణి , శైలజ, కోశాధికారి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖాగుప్త ఎంపిక హర్షణీయం : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఢిల్లీ ముఖ్య మంత్రిగా రేఖాగుప్త ఎన్ను కోవటం హర్ష నీయమని మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ అన్నారు. గురువారం కార్పొరేటర్, తన కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులకు స్వీట్ తినిపించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ...తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన రేఖాగుప్త ని ఢిల్లీ ముఖ్యమంత్రిని చేసిన ఘనత బీజేపీ పార్టీకే దక్కుతుందన్నారు. తొలిసారిగా గెలిచి న ఒక మహిళా ఎమ్మెల్యేను భారతీయ జన తా పార్టీ ఢిల్లి ముఖ్యమంత్రిగా ఎంపిక చేసి నందుకు ప్రతి ఒక్క మహిళ గర్వపడుతుంద న్నారు. సంచలనాత్మకమైన నిర్ణయాలు తీసుకునే సత్తా కేవలం భారతీయ జనతా పార్టీకి మాత్రమే ఉందన్నారు. గతంలో ఒక మహిళను ఆర్థిక మంత్రిని చేశారని, ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిని చేశారని గుర్తు చేశారు. మహిళా బిల్లుని కూడా ఇదే విధంగా తీసుకు వచ్చారని, అదే విధంగా ట్రిపుల్ తలాక్ కూడా తీసుకొచ్చి మైనారిటీ మహిళల ముఖాలలో సంతోషాన్ని నింపా రన్నారు. భారతీయ జనతా పార్టీలో అన్ని కులాలు, మతాల వారికి, ముఖ్యంగా మహి ళలకు సముచిత పదవులు దక్కుతున్నాయ ని దీనికి చక్కటి ఉదాహరణే ఢిల్లీ పీఠాన్ని మహిళ అధిరోహించటమన్నారు. ఈ సంద ర్భంగా సాహసోపేతమైన నిర్ణయాలు తీసు కుని, దేశ వ్యాప్తంగా బీజేపీ పార్టీని విజయ శిఖరాగ్రాన నిలుపుతున్న ప్రధాని నరేంద్ర మోడీ, హోంశాఖ మంత్రి అమిత్ షాలకు కార్పొరేటర్ కృతజ్ఞతాభినందనలు తెలియ జేశారు. ఇదే స్ఫూర్తితో, ఇనుమడించిన మరింత ఉత్సాహంతో తెలంగాణలో సైతం బీజేపీ పార్టీని అధికారంలోకి తీసుకుని వస్తా మని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఇందుకు ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలని కార్పొరేటర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వెంకటేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

# కులగణనకు మరో అవకాశం

**ప్రతిష్టాత్మకమైన కులగణన సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి -రాపోలు జయప్రకాష్**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: రాపోలు జయప్రకాశ్, సభ్యులు బి.సి.కమీషన్ ఆధ్వర్యంలో మిగిలిన కులగణణ విషయంలో సమగ్ర దర్యాప్తు కొరకు డాక్టర్స్ కాలనీ కమ్యునిటీ హాలులో ఉదయం 8.00 గం.ల నుండి కులగన నమోదుకు ఏర్పాటు చేశారు. గతంలో కులగణ సర్వేలో పాల్గొనని కుటుంబాలు వారి వారి వివరాలను పొందుపరిచారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన రీ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని బి.సి. కమీషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్ కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరోమారు సర్వేకు ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఆయన రీసర్వేను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావుతో, సరూర్ నగర్ డివిజన్ అధ్యక్షులు బొయిన శంకర్ యాదవ్ తో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో మహేందర్ యాదవ్, చిక్కుళ్ళ శివకుమార్, వన్నాడి శ్రీనివాస్, ధన్రాజ్ గౌడ్, ఇమ్రాన్ అలీ, షఫీ, యూనస్, జంగారెడ్డి, శ అరుణ, సుశీల, సంగీత ,గంగం కిషోర్, రంజిత్, మధు నరేందర్, నయీమ్,ప్రభుత్వ అధికారులు పి. రమేష్, అసిస్టెంట్ బి.సి. డవలెప్మెంట్ ఆఫీసర్, ఆర్. విఠల్, వి.రజిత, కె.సరిత,ఎం.డి. ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ...శ్రీవెంకటేశ్వర కూచిపూడి నృత్య కళాక్షేత్రం 22వ వార్షికోత్సవం...



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ః శ్రీవెంకటేశ్వర కూచిపూడి నృత్యకళాక్షేత్రం(లక్ష్మీనగర్,అలియాబాద్) 22వ వార్షికోత్సవం రవీంద్రభారతిలో రోజంతా ఘనంగా నిర్వహించారు. 180మంది బాలలచే కూచిపూడి నృత్యోత్సవం నిర్వహించారు. నృత్యకిరీటి,నృత్యగురువు కే.మానస (రమాదేవి)ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గుత్తాసుఖేందర్రెడ్డి, మధుసూదనాచారి, డా.బండాప్రకాశ్ అతిథులుగా హాజరై బాలలను అభినందించారు.నాన్ స్టాప్ కూచిపూడి డ్యాన్స్ సెలబ్రేషన్స్ రోజంతా సమ్మోహనంగా సాగాయి.కల్లూరి మల్లిక(నృత్యగురువు కే.మానస రమాదేవి సుపుత్రిక)ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ప్రతిభావంతంగా సాగింది.డా.వై.కిరణ్ ,మామిడి హరిక్రిష్ణ ,రోహిణి నాయుడు,ఘంటసాల పవన్కుమార్,పీఎన్మూర్తి,పి.మీనాక్షి శ్రీనివాస్,కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముగింపు వేడుకకు అతిథులుగా హాజరయ్యారు.బాలలకు మెమెంటోలు,సర్టిఫికేట్లు ప్రదానం చేసారు.ప్రోగ్రాం కన్వీనర్,ఛైర్మెన్ పీఎల్ క్రిష్ణ, నృత్యగురువు,సంస్థ అధ్యక్షురాలు కే.మానస రమాదేవి ,కే.మాధవాచారి, కే.రామాచారి ఈ వేడుకలను సమన్వయం చేసారు.

# జలమండలి ఎండి అశోక్ రెడ్డితో సమావేశమైన కార్పోరేటర్

**నీటి ఎద్దడి , డ్రైనేజీ సమస్యలపై వినతి పత్రం అందజేత**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తాగునీటి, మురుగునీటి సమస్యలను పరిష్కరించాలంటూ జలమండలి ఎండి అశోక్ రెడ్డికి కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వేసవి తాపం రోజురోజుకు పెరుగుతుండడంతో బస్తీలలో నీటి ఎద్దడి తీవ్రతరం అవుతున్నట్లు తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యేక ఏర్పాట్లను చేసి ప్రజలను రక్షించాలని కోరారు. పలు బస్తీలలో మురుగునీరు ప్రవహించేందుకు సరైన డ్రైనేజ్ సదుపాయం లేక మ్యాన్ హోల్స్ పొంగిపొర్లుతున్నట్లుగా చెప్పారు. దీని నివారణకు నూతన డ్రైనేజ్ లైన్లను నియమించి మురుగునీటి సమస్యకు సత్వర పరిష్కారం చూపాలని కోరినట్లు తెలిపారు. తమ డిమాండ్లను పరిశీలించిన ఎండి, సత్వర పరిష్కారానికి ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, మహేష్, శేఖర్, సందీప్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# జాగృతిచే ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



వనస్థలిపురం,మేజర్ న్యూస్ఃఎరుపంటే ఎవరికి రా భయం అది నా భరతమాత నుదిటిన సింధూరం అంటూ భారతీయుల మదిలో ధైర్యంతో కూడిన దే శభక్తిని రగిల్చి, శత్రువుల గుండెల్లో గుబులు పుట్టించి దేశ ద్రోహులారా ఖబడ్దార్ అంటూ ధ్వజమెత్తిన వీర శివాజీ జయంతి వేడుకలు జాగృతి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ట్యూషన్ విధ్యార్ధులకు కర్ర సాము శిక్షణను ప్రారంభిస్తు నిర్వహించారు. గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ వేదికగా నిర్వహించిన జయంతి వేడుకలలో పాల్గొన్న పలువురు పలువురు దేశ భక్తులు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే దేశ రక్షణ కోసం శివాజీ పోరాడారని, మొఘులు రాజుల దురాక్రమాలను అంతం చేసి హైందవ రాజ్య స్థాపన చేశారన్నారు. స్వీయ రక్షణ, దేశ పటిష్టత కోసం కర్ర సాము లాంటి విద్యలు అవసరమనే ఆలోచనతో ఈ శిక్షణ ప్రారంభిస్తున్నట్లు జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ తెలిపారు. విధ్యార్ధులను ఉద్దేశించి ప్రముఖ సైకాలజిస్ట్ డా. వై. శివరామ్ మాట్లాడుతూ ఆత్మ గౌరవంతో కూడిన దేహ రక్షణ, దేశ రక్షణ, ధర్మ దేవాలయ రక్షణ పట్ల శ్రద్ధా భక్తులు అవసరం అన్నారు. వేడుకల్లో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, శశాంక్, భరత్, సాయి నిశ్చల్, నితిన్, మధుసూదన్రెడ్డి, యాదా రామలింగేశ్వర్రావు, శ్యామ్ సుందర్రావు, శ్రీలక్ష్మి, శశాంక్, శ్రీనాద్, నవనీత్, శ్రీనివాసరాజు, నీరజ్, శ్రీ రాములు, రవీందర్గౌడ్, విధ్యార్దులు పాల్గొన్నారు.

**▶▶ విద్యార్థులకు కర్రసాము శిక్షణ ప్రారంభం ▶▶ స్వీయ రక్షణ, దేశ పటిష్టత కోసం కర్రసాము లాంటి విద్యలు అవసరం ▶▶ జాగృతి చైర్మన్ భావన శ్రీనివాస్**



# తెలంగాణ ఉద్యమ కెరటం సిరిపురం యాదయ్యకు ఘన నివాళి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర కోసం అమరుడైన తెలంగాణ ఉద్యమ కెరటం సిరిపురం యాదయ్య 15 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో యువకిషోరం సిరిపురం యాదయ్య త్యాగం మరువలేనిదన్నారు. సమస్త తెలంగాణ ప్రజల మనస్సులను యాదయ్య మరణం కదిలించిందన్నారు. ఉస్మానియా యూనిర్సిటీ ఎన్సీసీ గేట్కు యాదయ్య పేరు పెట్టాలని పలువురు వ్యక్తులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ, కమిటీ చైర్మన్ అల్లే కుమార్, శివగల్ల యాదయ్య,రాజు నాయక్, అందుగుల సత్యనారాయణ, దంతోజు నరసింహ చారి, శివ,హరి, దర్శన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి రామదాస్ అథవాలె చేతుల మీదుగా అవార్డు అందుకున్న విశాల్‌గౌడ్






జీడిమెట్ల మేజర్ న్యూస్ : హైదరాబాదులో చేసిన సామాజిక రాజకీయ సేవాకార్యక్రమాలకుగాను యువనాయకుడు, సేవాభావి కెపి విశాల్గౌడ్కు గురువారం ఇంటర్నేషనల్ ఎక్సెన్స్ అవార్డును వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ భారత ప్రభుత్వ కేంద్ర మంత్రి రామదాస్ అథవలే చేతుల మీదుగా బహుకరించింది. లండన్కు చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సు సంస్థ ప్రపంచ వ్యాప్తంగా 40 దేశాల్లో 2024వ సంవత్సరంలో అత్యుత్తమ సామాజిక సేవలను అందించిన వారిని దుబాయిలోని పామ్ జుమేరియా హొటెల్లో జరిగిన అవార్డుల బహుకరణ కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. యునెటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఛాంబర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి హమీద్ మొహమ్మద్ బిన్ సాలెం, దుబె వరల్డ్ ట్రేడ్ సెంటర్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు మాహిర్ అబ్దుల్కరీమ్ జుల్ఫర్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ అడ్వోకేట్ సంతోష్ శుక్లా, మిడిల్ ఈస్ట్ అధ్యక్షుడు డా. జితేంద్ర మత్లాని, యునెటెడ్ అరబ్ ఎమిరేట్స్ అల్ మఖ్తూమ్ ఫౌండేషన్ ట్రస్టీ మిర్జా అల్ సాహెగ్, యునెటెడ్ అరబ్ ఎమిరేట్స్ వైమానిక దళం కార్యనిర్వాహక డెరెక్టర్ మొహమ్మద్ మాజ్మీ, డా. బహార్ అల్ హూదీ, ఇబ్రహీం యాహూద్ ఇతరుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. కెపి విశాల్గౌడ్ 2010 నుంచి సుమారు ఒకటిన్నర దశాబ్ధంగా హైదరాబాదు నగరంలో అనేక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ వచ్చారు. అనేక సంఘటనల్లో ఎప్పుడూ బాధితుల పక్షాన అండగా నిలుస్తూ వచ్చారు. ముఖ్యంగా ఆయన ప్రతి ఏటా వరదలు వచ్చినపుడు, కరోనా సమయాల్లో రాత్రుంబవళ్ళు తన వద్ద వున్న వందలాది వాలంటీర్లు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా సేవలందించారు. వరదల్లో ఇళ్ళతో సహా నీట మునిగినవుడు వేలాది మందికి రాత్రి రాత భోజనాలను సమకూర్చుడం, తాగునీటిని అందించడం, వారికి తాత్కాలికంగా దుప్పట్లు పంపిణీ చెయ్యడం, తాత్కాలిక పునరావాస కార్యక్రమాలు నిర్వహించడం వంటివి చేశారు. అయితే వీటన్నింటిని ఆయన ప్రచారానికి దూరంగా బాధితులకు అండగా నిలిచి సమకూర్చుడం జరిగింది. వీటికి సంబంధించిన వివరాలు సేకరించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సు సంస్థ కెపి విశాల్ గౌడ్కు ఇంటర్నేషనల్ పక్సెన్స్ అవార్డును బహుకరించింది.

# మసీదులు, ఈద్గాల వద్ద కనీస సదుపాయాలు కల్పించాలి : బీఆర్ఎస్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అతి త్వరలో రంజాన్ మాసం ప్రారంభమవుతున్నందునా మసీదులు, ఈద్గాల వద్ద కావలసిన సదుపా యాలు కల్పించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి ఆదేశాలు మేరకు గురువారం వారు మల్కాజిగిరి సర్కిల్ ఉపకమిషనర్ జి.రాజును కలిసి వినతిపత్రం సమర్పించా రు. మార్చి 2 న రంజాన్ మాసం ప్రారంభమ వుతుందని, ఉపవాస దీక్ష చేపట్టి మసీదు, ఈద్గాలలో ప్రత్యేక ప్రార్ధనలకు హజరయ్యే ముస్లింలకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా మంచినీరు, వాడుక నీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆయా పరిస రాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా శానిటే షన్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీని యర్ నాయకులు ఇబ్రహ్మీం, మహ్మద్ ఉస్మాన్, వంశీ ముదిరాజ్, నవాబ్, సజ్జాద్, అహత్, అర్షద్, మదన్, నజీర్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవాలయ ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని నిజాంపేట్ లోని స్ప్రింగ్ విల్లా లో గల శ్రీ వెంకటేశ్వర సీతారామలక్ష్మణ ఆంజనేయ శివనందీశ్వర గణపతి సుబ్రమణ్య సాయినాథ దేవాలయ ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని, స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆ స్వామివారి కృపా కటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్రాష్ట్ర మహిళా డ్రగ్ పెడ్లర్‌ను అరెస్ట్ చేసిన తెలంగాణ యాంటీ-నార్కోటిక్స్ బ్యూరో , సైబరాబాద్ పోలీసులు

- బెంగళూర్‌కు చెందిన శతాబ్ది మన్నాను అరెస్ట్ చేసిన పోలీసులు
- 6 లక్షల రూపాయల విలువ చేసే 60 గ్రాముల డ్రగ్స్, మొబైల్ ఫోన్ స్వాధీనం




మియాపూర్,మేజర్ న్యూస్ : అంతరాష్ట్ర మహిళ డ్రగ్ పెడ్లర్ నుసైబరాబాద్ పోలీసులు తెలంగాణ యాంటీ-నార్కోటిక్స్ బ్యూరో ( ),సహకారంతో సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. బెంగళూర్ కు చెందిన శతాబ్ది మన్నా ను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితురాలి వద్ద 6 లక్షల రూపాయల విలువ చేసే 60 గ్రాముల ౯్రా డ్రగ్స్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ప్రధాన నిందితుడు ఆఫ్రికా కు చెందిన వారెన్ కొకరంగో పరారీ ఉన్నాడు. ఈ సందర్భంగా మాదాపూర్ డీసీపీ వినీత్ మీడియాతో మాట్లాడుతూ.. బుధవారం తెలంగాణ యాంటీ-నార్కోటిక్స్ బ్యూరో మియాపూర్ పోలీసులు సోదాలు చేశారని, బెంగళూర్ నుండి వచ్చిన మహిళ శతాబ్ది మన్నా (24) వద్ద 60 గ్రాముల ౯్రా డ్రగ్ స్వాధీనం చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు. డ్రగ్ సరఫరా చేస్తున్న ప్రధాన నిందితుడు ఆఫ్రికా కు చెందిన వారెన్ కొకరంగో పరారీలో ఉన్నాడని డీసీపీ తెలిపారు. బెంగుళూరు లో గ్రాడ్యుయేట్ పూర్తి చేసింది శతాబ్ది మన్నా అని, అక్కడే ఆఫ్రికా కు చెందిన స్టూడెంట్ వారెన్ కొకరంగో తో పరిచయం ఏర్పడిందని ఆయన తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో శతాబ్ది మన్నా డ్రగ్స్ సరఫరా ఎంచుకుందని, బెంగుళూరు నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి హైదారాబాద్ లో విక్రయిస్తుందని డీసీపీ వినీత్ తెలిపారు. ౯్రా డ్రగ్ డెలివరీ చేసేందుకు మియాపూర్ వచ్చిందని, నిందితురాలి వద్ద 6 లక్షల రూపాయలు విలువ చేసే 60 గ్రాముల ౯్రా డ్రగ్స్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.




## నూతన వధూవరులతో కలిసి యాదాద్రి లక్ష్మినర్సింహ స్వామిని దర్శించుకున్న కార్పొరేటర్లు రాగం,మెట్టు కుమార్ యాదవ్ కుటుంబ సభ్యులు





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ,పఠాన్ చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కుటుంబ సభ్యులు గురువారం యాదాద్రి (యాదగిరిగుట్ట) శ్రీశ్రీశ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకుని నూతన వధూవరులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. అనంతరం కొమురవెల్లిలోని మల్లన్న స్వామి వారి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని నూతన వధూవరులకు స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి
## కార్పొరేటర్ శ్రవణ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వివిధ కాలనీ లలో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించా లని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్, అధికారులను కోరారు. గురువారం మల్కాజి గిరి డివిజన్ పరిధిలోని ఆంధ్ర బ్యాంక్, వెస్ట్ శ్రీ కృష్ణ నగర్ లలో 15 లక్షల రూపాయల అంచ నా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ..మల్కాజి గిరి డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, మురికి వాడలలో 80% పైగా సీసీ రోడ్డు పను లను పూర్తి చేశామని, మిగిలిన పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ మహేష్, ఏ.ఈ నవీన్, రమేష్, నరేష్, రామకృష్ణ, నవీన్, నర్సింగ్ రావు,లక్ష్మణ్, నందుయాదవ్, రవి తదితరులు పాల్గొన్నారు



: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యక్తిగత సహాయకులు పురుషోత్తం రెడ్డి కుమార్తె వివాహానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు... మేజర్ న్యూస్ దుందిగల్

# రవీంద్రభారతిలో ఘనంగా సద్గురు సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

## -పాల్గొన్న కేంద్రమంత్రులు - సంత్ సేవాలాల్ మందిరాన్ని బంజారాహిల్స్‌లో నిర్మించాలి-డా.కళ్యాణ్‌నాయక్ డిమాండ్



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : సేవాలాల్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలు రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు.సేవాలాల్ జయంతి ఉత్సవ సమితి ఛైర్మన్ డా.కళ్యాణ్ నాయక్, జే.ప్రేమ్,సేవాలాల్ ఉత్సవ సమితి కో-కన్వీనర్ రవినాయక్‌సేనాపతి ఈ వేడుకలను సమన్వయం చేసారు. భోగ్ భండారో హోమం పూజా కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి,ఎంపీ డీకే అరుణ, ఎంపీ ఈటెల రాజేందర్,బీజేపీ నేత మురళీధర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి సేవాలాల్ భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనులు సంప్రదాయ దుస్తుల అలంకరణలో రవీంద్రభారతి ప్రాంగణంలో ఆడిపాడారు. తెలంగాణవ్యాప్తంగా హాజరైన గిరిజన పూజారులను ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించారు. జాతీయ ఎస్టీస కమిషన్ మెంబర్ జటోతు హుస్సేన్ నాయక్, ఐఆర్‌ఎస్ బలరామ్ నాయక్.ప్రకాశ్ రాథోడ్ ఐఆర్‌ఎస్,యన్.శంకర్‌నాయక్, సైదానాయక్ ,రాంచందర్ నాయక్(టెగా), యన్.దాశ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు. సేవాలాల్ జయంతి ఉత్సవ సమితి ఛైర్మన్ డా.కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్యదేవుడని పేర్కొన్నారు. కులాలు, మతాలకు అతీతంగా అన్ని సామాజిక వర్గాల వారికి ఆరాధ్యుడు సేవాలాల్ అన్నారు. ఆధ్యాత్మికవేత్త, సంఘసంస్కర్త సేవాలాల్ అని అన్నారు. 12కోట్ల బంజారాలకు సేవా పూజనీయుడని అన్నారు. అహింసాసిద్ధాంతాన్ని 18వ శతాబ్దంలోనే ఆచరించి చూపాడని అన్నారు. బంజారాహిల్స్‌లో 10 ఎకరాల స్థలంలో రాష్ట్రప్రభుత్వం సేవాలాల్ మందిరాన్ని కట్టించాలని డిమాండ్ చేసారు. సేవాలాల్ భారీ విగ్రహాన్ని బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేయాలని కోరారు. బంజారా తండా సంస్కృతి, భాష, వేషాలను కాపాడుకోవాలని సూచించారు. నిజాంకు వ్యతిరేకంగా నాడు సేవాలాల్ ఎదురించి నిలబడ్డాడని, బంజారాహిల్స్ సేవాలాల్ నడియాడిన పవిత్ర ప్రదేశం అన్నారు.ప్రధాని నరేంద్రమోడి బంజారా జాతిని గుర్తించారని, సేవాలాల్ సమాధిని రెండు సార్లు దర్శించుకుని అక్కడ భవననిర్మాణానికి అధిక బడ్జెట్ కెటాయించిన ఘనత పీఎం ది అన్నారు. సంత్ సేవాలాల్ జయంతిని దేశవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించాలని ఎంపీ డీకే అరుణ కోరారని, కేంద్ర సాంస్కృతిక శాఖా మంత్రి సేవాలాల్ జయంతిని కల్చరల్ ఫెస్టివల్‌గా నిర్వహిస్తామని హామీ ఇచ్చారని కళ్యాణ్ పేర్కొన్నారు.

# న్యూడెమోక్రసీ కవాతు..ధర్నా..




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రేవంత్ సర్కార్ గత 15 నెలలుగా సాగిస్తున్న పాలనలో తాను ఇచ్చిన 6 గ్యారంటీలను, ఏడో గ్యారెంటీగా ఉన్న ప్రజాస్వామిక పాలన అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ న్యూడెమోక్రసీ వేలాది మంది ప్రజలతో ప్రజాప్రదర్శన నిర్వహించింది. సుందర విజ్ఞాన కేంద్రం నుండి బయలుదేరిన ఈ ప్రజా ప్రదర్శన ఇందిరాపార్క్ వద్ద ప్రజా మహా ధర్నాగా మారింది. ఈ ధర్నాను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జెవి చలపతిరావు ప్రారంభించగా, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు సాదినేని వెంకటేశ్వరరావు ముఖ్య వక్తగా మాట్లాడుతూ రేవంత్ సర్కార్ వెంటనే తాను ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా రైతు బీమా రైతు కూలీలకు ఇస్తానన్న 12 వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని కోరారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని కోరారు. ఏడవ గ్యారెంటీ అయిన ప్రజాస్వామ్య పాలన అమలు జరగడం లేదని దీనికి ఎన్కౌంటర్లు కుట్ర కేసులే నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, కే గోవర్ధన్ ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు .కోటేశ్వరరావు, జాతీయ నాయకులు గాదె ఝాన్సీ వి సంధ్య శ్రీనివాస్, మండల వెంకన్న, ఎం శ్రీనివాస్, జాతీయ నాయకులు మహేష్ మాట్లాడారు.ప్రదర్శనలో ఇందిరా పార్కులో జరిగిన ప్రజా మహాధర్నాలో వేలాదిమంది ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి పాల్గొన్నారు. అరుణోదయ కళారూపాలు సభికులను ఆకర్షించాయి. గోవర్ధన్. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సభను సమన్వయం చేశారు.

# బి.జె.పిలో మరో సారి సామాన్య కార్యకర్తకు పెద్ద పీట

## ఎల్బీనగర్ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ తడకమళ్ల రవికుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః భారతీయ జనతా పార్టీ లో జాతీయ వాదంతో పని చేసిన సామాన్య కుటుంబం నుంచి వచ్చిన రేఖ గుప్తాకు డిల్లీ ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టి బిజెపి అంటేనే పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్క కార్యకర్తకు అవకాశం కల్పిస్తుందని మరోసారి డిల్లీ విషయంలో నిరూపించబడిందని బి.జె.పి ఎల్బీనగర్ నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్, ఆర్య వైశ్య సంఘం మాజీ మండల అధ్యక్షులు తడకమళ్ల రవికుమార్ తెలిపారు. సామాన్య కుటుంబంలో జన్మించి విధ్యార్ధి దశ నుండే జాతీయ భావాలను నింపుకొని బిజెపి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన సామాన్యురాలు రేఖా గుప్తాకు నేడు బిజెపి డిల్లీ ముఖ్యమంత్రి పదవి వరించడం దేశ ప్రధాని మోఢీ, హోం మంత్రి అమిత్ షా జాతీయ భావానికి నిరూపణ అన్నారు. డిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తాకు అవకాశం ఇవ్వడం పట్ల పార్టీకి ధన్యవాదాలు తెలుపుతు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న రేఖా గుప్తాకు ఈ సందర్భంగా తడకమళ్ల రవికుమార్ గుప్తా శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైజింగ్ తెలంగాణ సి. ఎస్. ఆర్ అవార్డ్స్ విద్య , వైద్య , వ్యాపార, స్త్రీ శక్తి రంగాల వారి నుండి నామినేషన్స్ ఆహ్వానం..




సోమాజిగూడ /మేజర్ న్యూస్ :విద్య , వైద్య , వ్యాపార, స్త్రీ శక్తి రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారందరికీ రైజింగ్ తెలంగాణ సి. ఎస్. ఆర్ అవార్డ్స్ ను ఇచ్చి సత్కరించడం ఎంతో విశేషమని , ఇప్పటికే నాలుగు పర్యాయాలు వైద్యరత్న అవార్డులను అందించిన జె. ఎం. జి గ్రూప్స్ కృషి ప్రశంశనీయమని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కొనియాడారు. తదనంతరం జూబ్లీహిల్స్ లోని అయన కార్యాలయంలో 2025 సంవత్సరానికి రైజింగ్ తెలంగాణ సి. ఎస్. ఆర్ అవార్డ్స్ గోడపత్రికను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కరోనా సమయంలో వైద్యుల సేవలు మరువలేనివని, అలాంటి వైద్యులకు ఇలాంటి అవార్డులను అందిచడం అభినందనీయమన్నారు.జె. ఎం. జి , హద్యాస్ మీడియా సి. ఈ. వో జగన్నాథం మాదిరెడ్డి మాట్లాడుతూ 2015 నుండి విద్య , వైద్య , వ్యాపార, స్త్రీ శక్తి రంగాలలో విశిష్ట సేవలు అందించిన ఆయా రంగాలకు చెందిన వారిని ఘనంగా సత్కరించామని,5వ సారి కూడా ఈ అవార్డుల ప్రక్రియను కొనసాగిస్తున్నామన్నారు. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియను మొదలు పెట్టమని ఏప్రిల్ 20 వరకు నామినేషన్లను స్వీకరిస్తానన్నారు. ఏప్రిల్ 30 న రైజింగ్ తెలంగాణ సి. ఎస్. ఆర్ అవార్డులను మంత్రి దామోదర రాజనర్సింహా చేతులమీదుగా అందజేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జె. ఎం. జి గ్రూప్స్ డైరెక్టర్స్ పవన్, , , ఐకానిక్ ఎండీ శ్రీనివాస్ గౌడ్,,, ఆర్. పి. ఏ ఫౌండర్ మరియు జనరల్ సెక్రెటరీ కే శివ కుమార్, గ్లోబల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్, కట్ట సునీల్,,,, రాచకొండ ఫార్చ్యూన్ ఇన్ఫ్రా డైరెక్టర్స్ , భాగీ రెడ్డి, గంగాధర్ రెడ్డి, సుధాకర్ యాదవ్, విశ్వ , తదితరులు పాల్గొన్నారు.




పదవులు తీసుకున్న ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. నియోజవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎండి సలీం బాలా నగర్ పార్టీ కార్యాలయంలో గురువారం బండి రమేష్ కలిసి పార్టీ ధ్రువపత్రాన్ని పొందారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ పదవులు ప్రజాసేవకే వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యుగేందర్ రెడ్డి, మధు గౌడ్ ,అస్లాం, కిట్టు, భరత్ ,నరేందర్, రంగస్వామి, ప్రణతి ,బాలరాజ్, పర్వేజ్ ,వెంకటేష్ ,తోమస్ తదితరులు పాల్గొన్నారు.



చంపాపేట్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి మెట్టు వెంకటరెడ్డి లు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్.

# వైదేహినగర్ నార్త్ కాలనీలో లో వోల్టేజీ సమస్యకు పరిష్కారం

- రోడ్ నెంబర్ 4/2 వద్ద నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు
- సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి, విద్యుత్ అధికారులకు
- కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు కృతజ్ఞతలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ కాలనీ రోడ్ నెంబర్ 4/2 వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ యొక్క లోడ్ సరిపోక పోవడం వలన ఆ ట్రాన్స్‌ఫార్మర్ కు సంబందించిన రోడ్లలోని ఇండ్లలో వారికి లో వోల్టేజి సమస్యను నియంత్రించడానికి పాత ట్రాన్స్‌ఫార్మర్ పక్కన, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు గతంలో వారి అసోసియేషన్ తరపున వారికి వినతి పత్రం అందజేశారు. స్పందించిన వారు నవంబర్ 28వ తేదీన పాత ట్రాన్స్‌ఫార్మర్ పక్కన ఉన్న ప్రదేశాన్ని వారి విద్యుత్ శాఖ కు సంబందించిన కాంట్రాక్టర్ తో కలిసి పర్యవేక్షించి ఆ ప్రదేశంలో ఆ చుట్టుపక్కల ఉన్న ఇండ్లలో వారికి కరెంట్ సరఫరా లోడ్ సరిపోయే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ను ఏర్పాటు చయిస్తానని తెలిపారు. వారు చెప్పిన విధంగా, విద్యుత్ శాఖ అధికారులు వారి కాంట్రాక్టర్ సిబ్బందితో డిసెంబర్ 23 వ తేదీ ఉదయం కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయుటకు కావాల్సిన కాంక్రీట్ సిమెంట్ దిమ్మె ఏర్పాటు చేయించుట, తరువాత కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించి దానిని అందుబాటులోకి తెచ్చి లో ఓ వోల్టేజ్ సమస్యను నియంత్రించడం జరిగింది. ఈ సందర్భంగా వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు మాట్లాడుతూ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటులో సహాయ సహకారాలు అందించిన ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులకు వారి అసోసియేషన్ తరపున, కాలనీ వాసుల తరపున ధన్యవాదాలు తెలిపారు.

# వర్తమాన కవుల విలువైన సమాచార సమాహారం..'మయూఖ ముఖాముఖి'!




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ః వర్తమాన కవుల విలువైన సమాచార సమాహారంగా మయూఖ-ఆన్‌లైన్ సాహిత్యపత్రిక వెలువరించిన మొదటి భాగం గొప్పగా ఉంది.మొత్తం 2 భాగాలుగా ఈ ఇంటర్వ్యూలు వచ్చాయి. డా.కొండపల్లి నీహారిణి సంపాదకురాలిగా 2 పుస్తకాలు వెలువడ్డాయి.మొదటి సంకలనంలో 25మంది సాహితీవేత్తలు రచయితలు, రచయిత్రుల తో చేసిన ఇంటర్వ్యూలు ఉన్నాయి. ఆయా సాహితీవేత్తల జీవితం, వ్యక్తిత్వం, రచనల విశిష్టతను తెలిపేలా మొదటి సంకలనం పుస్తకం సాహితీప్రియులకు హస్తభూషణంగా, విలువైన సాహితీవివరాలను తెలుపుతూ ఇంటర్వ్యూలు సాగాయి.కే.ఎస్ .అనంతాచార్య, నెల్లుట్ల రమాదేవి, మాడిశెట్టిగోపాల్, వంగ యశోధ,రంగరాజు పద్మజ,నరేశ్‌చారి తదితరులు ప్రముఖ సాహితీవేత్తలను ఇంటర్వ్యూలు చేసారు.దినపత్రికల్లో సాహితీపేజీలు ,సాహితీపత్రికలు తగ్గిపోవడంతో మయూఖ లాంటి ఆన్‌లైన్‌పత్రికలు చేస్తున్న సాహితీసేవ వైభవానికి ఈ పుస్తకం మచ్చుతునకాగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.శ్రీభాష్యం విజయసారథి, డా.అమృతలత, డా.కూరెళ్ళ విఠలాచార్య, డా.ముదిగంటి సుజాతారెడ్డి, డా.పెన్నా శివరామకృష్ణ, డా.రావిప్రేమతలత ..తదితరుల సాహితీవేత్తలు సాహితీకృషిని ఈ పుస్తకం సాహితీజెండాగా సాహితీక్షేత్రంలో ఎగురవేస్తుంది!

# మెరుగైన వైద్య చికిత్సకు సీఎంఆర్ఎఫ్ దోహదం

## ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అనారోగ్యంతో బాధపడు తున్న నిరు పేదలకు మెరుగైన వైద్య చికిత్స పొందడానికి సీఎంఆర్ఎఫ్ ఎంతో దోహద పడుతుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతంనగర్ డివిజన్ యాదవనగర్ కు చెందిన పి.రవితేజ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సమాచారం తెలుసు కున్న బీఆర్ ఎస్ నేత మేకల రాముయాదవ్ బాధితుడిని పరామర్శించారు. అండగా ఉంటానని ఆయనకు మరింత భరోసా నిచ్చి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేయించారు. తద్వారా మంజూరైన 1 లక్ష రూపాయల చెక్కును గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ తో కలిసి బాధితుడి కుటుంబీకులకు అందచేశా రు. తన ధీనస్థితిని గుర్తించి వైద్య చికిత్స నిమిత్తం లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందచేసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్, బీఆర్ఎస్ నేత మేకల రాముయాదవ్ లకు ఈ సంద ర్భంగా బాధితుని కుటుంబీకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సీఎంఆర్ ఎఫ్ ఓ వరమని, తద్వారా ఆర్థిక అండగా లభిస్తుం దన్నారు. దీంతో బాధితులు మెరుగైన వైద్య చికిత్స పొందే అవకాశం ఉంటుందని దీనిని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్, సీనియర్ నేత మేకల రాముయాదవ్, రెబ్బవాసు, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మూజువాణి ఓటుతో తెలంగాణ బిల్లు నెగ్గింది

## డాక్టర్ కోట నీలిమ




అమీర్ పేట,మేజర్ న్యూస్:ఫిబ్రవరి 18, 2014లో ముజువాని ఓటు ద్వారా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర బిల్లు నెగ్గిందని కాంగ్రెస్ సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.ఆ విషయాన్ని నాటి లోక్ సభ స్పీకర్ మీరా కుమారి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఫిబ్రవరి 20న రాజ్యసభలో నాటి హోం శాఖ మంత్రి షిండే బిల్లును ప్రవేశపెట్టగా అప్పటి రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ కురియన్ బిల్ పాసైనట్లు ప్రకటించారన్నారు.గురువారం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర బిల్లు ఆమోదం పొందిన విషయాన్ని పురస్కరించుకొని డాక్టర్ కోట నీలిమ మాట్లాడారు.తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్ష సాకారం కావడానికి కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ ఎంతో మద్ధతు ఇచ్చారన్నారు.కాంగ్రెస్ హయాంలోనే జూన్ 2, 2014లో తెలంగాణ ఏర్పడిందన్నారు.గురువారంతో బిల్లు ప్రవేశపెట్టి 11 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం మరచిపోలేని సందర్భం అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి

## నర్సారెడ్డి భూపతిరెడ్డి

దుందిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా తాను కృషి చేస్తానని నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఎన్టీఆర్ నగర్ లో ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీలో చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించి, తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను శాశ్వత పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి



చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత క్యాన్సర్ పరీక్ష



దుందిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లో గురువారం గ్రాన్యూల్స్ ఇండియా, ఏఐజీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ స్క్రీనింగ్ యూనిట్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలందరు ఈ ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఉచితంగా కాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్న గ్రాన్యూల్స్, ఏఐజీ హాస్పిటల్ వారిని ఈ సందర్బంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘం సభ్యులు కలిసికట్టుగా ఉండాలి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సంక్షేమ సంఘం సభ్యులు కలిసికట్టుగా ఉంటూ, అభివృద్ధికి కలిసికట్టుగా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సూచించారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద ఎన్.టి.ఆర్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఎన్.టి.ఆర్ నగర్ అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం కృషి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు రెడ్డిపల్లి సుధాకర్, ఉపాధ్యక్షులు లక్ష్మి, కాలప్ప, ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్, కోశాధికారి బైవునేని మోహన్, శ్రీహర్ష, ప్రశాంత్ కుమార్, కోటేష్ యాదవ్, ప్రవీణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య భద్రతనిచ్చేది సీఎం సహాయ నిధి

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : నిరుపేదలకు ఆరోగ్య భద్రతనిచ్చేది సీఎం సహాయ నిధి అని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. గురు వారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన జి. రామా రావు, చింతల్ ప్రాంతానికి చెందిన బి.శ్రీనాథ్ లకు ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందు కున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి జి. రామారావుకు రూ.2,00,000, బి.శ్రీనాథ్ కు రూ.2,00,000 ల ఎల్ఓసీ మంజూరు చేయించి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సంధ ర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూసే వారికి సీఎం సహాయనిధి ఎంతో భరోసానిస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

## కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వివిధ కాలనీ లలో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించా లని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్, అధికారులను కోరారు. గురువారం మల్కాజి గిరి డివిజన్ పరిధిలోని ఆంధ్ర బ్యాంక్, వెస్ట్ శ్రీ కృష్ణ నగర్ లలో 15 లక్షల రూపాయల అంచ నా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ..మల్కాజి గిరి డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, మురికి వాడలలో 80% పైగా సీసీ రోడ్డు పను లను పూర్తి చేశామని, మిగిలిన పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ మహేష్, ఏ.ఈ నవీన్, రమేష్, నరేష్, రామకృష్ణ, నవీన్, నర్సింగ్ రావు,లక్ష్మణ్, నందుయాదవ్, రవి తదితరులు పాల్గొన్నారు

# 25న పులివర్తి 'పరమపథం' గ్రంథావిష్కరణ



ముషీరాబాద్,మేజర్న్యూస్ః సాహితీకిరణం ఆధ్వర్యంలో డా.పులివర్తి కృష్ణమూర్తి రచించిన 'పరమపథం' గ్రంథావిష్కరణ సభ ఈనెల 25న మంగళవారం ఉదయం 10గం.లకు నిర్వహిస్తున్నారు. డా.కేవీరమణాచారి క్యాంపు కార్యాలయం (మాసబ్ట్యాంక్ )లో నిర్వహిస్తున్నారు. ముఖ్యఅతిథిగా డా.కేవీరమణాచారి ఐఏఎస్ (రి), సాహితీకిరణం గౌరవ సంపాదకులు గుదిబండి వెంకటరెడ్డి, సాహితీకిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, వ్యాఖ్యాన కళాప్రవీణ పెద్దూరి వెంకటదాసు, కవి ఎన్వీ రఘువీర్ప్రతాప్, సాహితీకిరణం మేనేజర్ పొత్తూరి జయలక్ష్మి అతిథులుగా పాల్గొంటున్నారు. ఆర్.దమయంతి చే సినీసంగీత విభావరి ఉంటుంది. ఈమేరకు నిర్వాహకులు పి.విజయలక్ష్మి, సాహితీకిరణం సలహాదారులు వీవీరాఘవరెడ్డి ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

# తండేల్ నియామకంలో తడబడుతున్న చింతల ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్ బిజెపికి కంచుకోట. ప్రస్తుత కార్పొరేటర్ పీఠాన్ని ప్రజల తీర్పు ప్రకారం బిజెపియే గెలిచింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం బిజెపి అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డికి నియోజకవర్గంలోనే అత్యధిక ఓట్లు వచ్చిన డివిజన్ కూడా ఇదే. సీనియర్ నాయకులకు కొదవలేదు. పార్టీ పిలుపు ఇచ్చే ఏ కార్యక్రమానికైనా తండోపతండాలుగా తరలి వెళ్ళేది ఈ డివిజన్ నుంచే. రేపటి జిహెచ్ఎంసి ఎన్నికల్లో సైతం, దాదాపుగా విజయ డంకా మోగించే సత్తా ఉన్న డివిజన్ కూడా ఇదే. కానీ డివిజన్ ను నడిపించే తండేల్ (నాయకుడు/ అధ్యక్షుడు) నియామకంలో తడబాటు మాత్రం తప్పడం లేదు. పార్టీలో సీనియర్ నాయకుడు, డివిజన్ పట్ల సమగ్ర అవగాహన ఉన్న మాజీ ఎమ్మెల్యే చింతల డివిజన్ అధ్యక్షుడి నియామకంలో కన్ఫ్యూజన్ కు గురవుతున్నట్లుగా కేడర్ గుసగుసలాడుకుంటున్నారు. డివిజన్ ఏర్పడినప్పటి నుంచి బీసీలు ఎక్కువ మార్లు అధ్యక్షుడిగా చేశారు. ఓసి వర్గాలవారు ఈ పదవి వైపు ఎప్పుడు కన్నెత్తి కూడా చూడలేదు. గత రెండుసార్లు వరుసగా బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని అధ్యక్షుడుగా నియమించారు. 45 ఏళ్లు దాటిన వారిని సైతం గతంలో, చింతల తన మనిషి అనుకుంటే, ఏ చింత లేకుండా ఏకగ్రీవంగా నియమించాడు. కానీ ఇప్పుడు వరస మారింది... ప్రస్తుతం ముగ్గురు సీనియర్ ఎస్సీ నేతలు అధ్యక్ష పదవికి పోటీలో నిలిచారు. వీరు అధ్యక్ష పదవి కోసం దళితుల ధైర్యమైన మందకృష్ణ మాదిగ తో చింతలకు ఫోన్ చేయించినట్లు సమాచారం. దీంతో ఎస్సీలలో ఈ పదవి కోసం పోటీ తీవ్రంగా పెరగడంతో, ఎటు తేల్చుకోలేక చింతల దీర్ఘ చింతనలో పడ్డట్టు సమాచారం. దళిత వర్గ నేతలు ఈ సారికి అధ్యక్ష పదవి తమకే ఇవ్వాలని, గట్టిగా పట్టుపడుతున్నట్టు సమాచారం. దీంతో దళిత వర్గానికి అధ్యక్ష పీఠం ఇవ్వలేకనో .. లేక పార్టీలో ఉన్న ప్రస్తుతం నేతలను నమ్మలేకనో.. ఆలస్యం జరుగుతున్నట్లుగా పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. ఏదేమైనా ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉన్న ఆరు డివిజన్ల లో, ఐదు డివిజన్ల అధ్యక్షులను నియమించి దాదాపు రెండు నెలలు గడిచింది. కానీ హిమాయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడి నియామకం, చింతల విచిత్ర వైఖరితో త్రిశంకు స్వర్గంలో పడినట్లుగా తెలుస్తుంది. పైగా ఈ డివిజన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రాతినిధ్యం వహించే సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలో ఉంది. అంతేకాకుండా పార్టీ సిటీ ఆఫీసుకు కూతవేటు దూరంలో, అత్యంత ప్రాముఖ్యమైన డివిజన్ గా అధినాయకత్వానికి అందుబాటులో ఉన్నది. ఈ మధ్యనే సెంట్రల్ జిల్లా అధ్యక్షుడి నియామకాన్ని సైతం సింపుల్ గా పూర్తి చేశారు. అయినా డివిజన్ అధ్యక్షుడి నియామకంలో అలసత్వం టన్నులకొద్దీ తప్పడం లేదు. మరోపక్క డివిజన్లో సరైన బిజెపి నేత లేకపోవడంతో వర్గాలుగా చీలిన నేతలు, అధ్యక్షుడి నియామకంలో రాజకీయాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. తాము చెప్పిన వారికే ఇవ్వాలని, చింతల చెవిలో జోరీగల్లా ప్రతిరోజు మోత పెడుతున్నట్లు సమాచారం. అధ్యక్ష పదవికి అర్హత లేని వయస్సు మీరిన నాయకులు, డివిజన్లో ఎక్కువగా ఉండడంతో.. తమ అనుచరున్ని నియమించుకుంటే, తెరవెనక ఉండి ,తాము డివిజన్ ను నడపొచ్చు అనే దురాలోచన చేస్తున్నట్లుగా సొంత పార్టీ కార్యకర్తలే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి ఎన్నికలకు ఏడాది గడువు మాత్రమే ఉండడంతో, అధికార పార్టీని ఢీకొని, మళ్లీ డివిజన్లో కమల జెండా ఎగరాలంటే ప్రజల్లో పలుకుబడి ఉన్న నేతను, పక్క చూపులు చూడని నేతను అధ్యక్షుడుగా నియమిస్తే చింతల పరువు దద్దరిల్లేలా నిలబడుతుందని కార్యకర్తలు ఆశిస్తున్నారు. అలా కాకుండా రబ్బర్ స్టాంపు, ఎన్నికల సమయంలో పక్క పార్టీకి దాసోహం అయ్యే నాయకులను నియమిస్తే చింతలకు బంగపాటు తప్పదని సొంత పార్టీ నేతలే ఇతర పార్టీ నేతలతో అంటున్నట్లుగా వినిపిస్తుంది. కనుక డివిజన్ ను నడిపించే పార్టీ అధ్యక్షుడు (తండేల్)ని చింతల త్వరగా నియమించి, చక్కర్లు కొడుతున్న అపోహలకు చెక్కు పెట్టాలని బిజెపి క్యాడర్ వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.

# ఎస్సీ వర్గీకరణపై సమగ్ర నివేదిక శాస్త్రీయత పాటించాలి : మంద కృష్ణమాదిగ

సోమాజిగూడ /మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణపై కమిషన్ సమర్పించిన తాజా నివేదికలో లోపాలు ఉన్నందున, అసెంబ్లీ సమావేశాలను నిర్వహించే ముందు దీనిపై లోతుగా పరిశీలించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ డిమాండ్ చేశారు. వర్గీకరణ ప్రక్రియ హేతుబద్ధంగా, శాస్త్రీయంగా జరగాలని, తద్వారా భవిష్యత్‌లో ఎవరూ అన్యాయం జరిగినట్లు భావించకూడదని ఆయన సూచించారు.

కమిషన్ నిర్ణయాలను సమీక్షించాలి. మునుపటి నివేదికలో అసమానతలు ఉన్న కారణంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం మార్చి 10 వరకు గడువు పొడిగించడం సరైన చర్య అని కృష్ణమాదిగ అభిప్రాయపడ్డారు. అయితే, కమిషన్ పూర్తిస్థాయిలో పరిశీలన చేయకుండా నివేదికను ఆమోదించటం తగదని స్పష్టం చేశారు."మూడో గ్రూప్‌లోని 26 కులాలకు జరిగిన అన్యాయం స్పష్టంగా కనిపిస్తోంది. గతంలో నాలుగు గ్రూప్‌లు ఉండగా, ఇప్పుడు మూడుగా మార్చడం వెనుక లాజిక్ లేదు. జనాభా ప్రాతిపదికగా రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నాం, కానీ కమిషన్ నివేదికలో ఈ అంశం తప్పిపోయింది" అని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వం ఒత్తిడి చేయకూడదు ఎస్సీ వర్గీకరణ నిర్ణయం శాస్త్రీయంగా, హేతుబద్ధంగా ఉండాలని ఎమ్మార్పీఎస్ నేతలు ప్రభుత్వాన్ని కోరారు. "ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు మార్చి 1 నుంచి 5 వరకు జరగనున్నట్లు ప్రచారం ఉంది. ఈ సమావేశాల్లో మళ్లీ కమిషన్ నివేదికపై సరైన సమీక్ష జరగకుండా ప్రభుత్వం దానిని ఆమోదించే ప్రయత్నం చేస్తే అది మరోసారి తప్పుడు నిర్ణయంగా మారుతుంది" అని మంద కృష్ణమాదిగ హెచ్చరించారు. 58 కులాల సంఘాలు అప్రమత్తంగా ఉండాలి. కమిషన్ నివేదికలో అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా సవరణలు చేయాలని, ఈ విషయాన్ని అన్ని కులాల సంఘాలు అధికారికంగా కమిషన్ ముందు ఉంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "మాదిగలు తమ జనాభా కంటే ఎక్కువ రిజర్వేషన్లు కోరుకోవడం లేదు. అందరికీ న్యాయం జరిగేలా చూడాలనుకుంటున్నారు. మాలలు మాత్రమే వర్గీకరణను వ్యతిరేకిస్తున్నట్లు ప్రచారం చేస్తున్నారు. కానీ వాస్తవానికి 58 కులాల సంఘాలు వర్గీకరణను కోరుతున్నాయి" అని ఆయన వివరించారు. ముందుగా సమర్పించిన నివేదికలో హేతుబద్ధత లేనందున, ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలకు ముందు దీన్ని సవరించాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేసింది. "రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఎస్సీ కులాల నాయకులు అప్రమత్తంగా ఉండాలి. ఫిబ్రవరి 10లోపు ఈ అంశంపై లిఖితపూర్వక అభిప్రాయాలను ప్రభుత్వానికి సమర్పించాలి" అని మంద కృష్ణమాదిగ సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ, సీనియర్ జర్నలిస్ట్ సయ్యద్ ఇస్మాయిల్, మిత్ అయ్యాల్వర్ కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సత్తన్న, ఎం.ఎస్.పి రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటస్వామి, టీవీ నరసింహ, డప్పు మల్లికార్జున్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో తొలిసారిగా ఆక్సిజన్ థెరపీ ఛాంబర్

**వయసును అధిగమించేందుకు రాస్ మెడికల్ ఫిట్ నెస్ సెంటర్ సరికొత్త విప్లవం**

**నగరవాసుల కోసం అందుబాటులో హెచ్‌బీఓటీ ఛాంబర్ ఏర్పాటు**

**ఇప్పటికే 20 మందికి విజయవంతంగా చికిత్సలు**




హైదరాబాద్,మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగరంలోని వైద్య చికిత్సలలో ఇదో సరికొత్త విప్లవం. నగరంలో ఇన్నాళ్లుగా అందుబాటులో లేని హైపర్‌బేరిక్ ఆక్సిజన్ థెరపీ (హెచ్‌బీఓటీ) సాయంతో 20 మందికి రాస్ మెడికల్ ఫిట్‌నెస్ సెంటర్ విజయవంతంగా చికిత్స అందించింది.

హెచ్‌బీఓటీ అనేది ఒక నాన్ ఇన్వేజివ్ థెరపీ. ఇందులో ఆరోగ్యం కావాలనుకునేవారు ప్రెషరైజ్డ్ ఛాంబర్‌లో 100% స్వచ్ఛమైన ఆక్సిజన్ పీల్చుకుంటారు. దీనివల్ల శరీరం ఆక్సిజన్‌ను మరింత మెరుగ్గా స్వీకరిస్తుంది. ఈ ప్రక్రియ సెల్యులార్ మరమ్మతును వేగవంతం చేస్తుంది, యాంటీ ఏజింగ్ ప్రయోజనాలను ప్రోత్సహిస్తుంది. నాడీ, జీవక్రియ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది, మంటలను తగ్గిస్తుంది, రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. ఇలా మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ చికిత్సను ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా వైద్య నిపుణులు, అథ్లెట్లు, వెల్‌నెస్ ఔత్సాహికులు విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ఇప్పుడు హైదరాబాద్ నగరంలో కూడా దాని ప్రయోజనాలు అందరికీ అందుబాటులోకి వచ్చాయి.

సయ్యద్ ఖలీల్, ఫిజికల్ థెరపిస్ట్: "మేము హైదరాబాద్‌లో మొట్టమొదటి హెచ్‌బిఒటి (హైపర్‌బారిక్ ఆక్సిజన్ థెరపీ) ఛాంబర్‌ను పరిచయం చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఇది 'మేక్ ఇన్ ఇండియా' ఉత్పత్తి గా, ఆరోగ్య పునరుద్ధరణ మరియు యాంటీ-ఏజింగ్ పరిష్కారాలను విప్లవాత్మకంగా మార్చుతోంది. ఈ అత్యాధునిక చికిత్స ఆక్సిజన్ శోషణను పెంచి, మానవ శరీరపు స్వాభావిక నయం చేసే శక్తిని వేగవంతం చేస్తుంది మరియు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఒత్తిడి పెంచిన ఛాంబర్‌లో 100% శుద్ధ ఆక్సిజన్ శ్వాసించడం ద్వారా కణాల పునరుద్ధరణ మెరుగుపడి, వాపు తగ్గి, రోగనిరోధక శక్తి పెరుగుతుంది. నాడీ సంబంధిత ఆరోగ్యం, మెటాబాలిక్ ఆరోగ్యం, మరియు జీవనశైలి పునరుద్ధరణ వంటి అనేక ప్రయోజనాలతో, హెచ్‌బిఒటి ఆధునిక ఆరోగ్య సంరక్షణలో గేమ్-చేంజర్‌గా మారింది."



రుజువైన ప్రయోజనాలు-యాంటీ ఏజింగ్, రికవరీ విషయంలో సమూల మార్పులు రాస్ మెడికల్ ఫిట్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించినప్పటి నుంచి రోగులు వేగంగా కోలుకోవడానికి, ఆరోగ్యం మెరుగుపడడానికి సేవలు అందిస్తోంది. ఇప్పటివరకు పలు విభాగాల్లో అసాధారణ ఫలితాలు సాధించింది. వాటిలో ప్రధానమైనది యాంటీ ఏజింగ్, చర్మ పునరుజ్జీవనం.

వయసుతో వచ్చే సమస్యలకు సరైన పరిష్కారం

హెచ్‌బీఓటీ చికిత్స వల్ల చర్మం మీద అసాధారణ ప్రభావాలు కనిపిస్తాయని ఇప్పటికే శాస్త్రీయంగా రుజువైంది. బయటి వాతావరణంలో మనం గాలి పీల్చుకునేటప్పుడు అందులో 20 శాతం మాత్రమే ఆక్సిజన్ ఉంటుంది. దాన్ని మనం పీల్చుకుని, మళ్లీ 15% బయటకు వదిలేస్తాం. అంటే, 5 శాతం ఆక్సిజన్ మాత్రమే మన శరీరంలోకి వెళ్తుంది. కానీ, అదే హెచ్‌బీఓటీ ఛాంబర్‌లో అయితే మొత్తం నూరుశాతం ఆక్సిజన్ మాత్రమే ఉంటుంది. దాన్ని మన శరీరం పూర్తిగా పీల్చుకోవడం వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి ప్రేరేపితం అవుతుంది. చర్మం స్థితిస్థాపకత మెరుగుపడుతుంది. దానివల్ల శరీరం మీద ఉండే గీతలు తగ్గిపోతాయి. మన కణజాలం కూడా చాలా ఆరోగ్యంగా తయారవుతుంది. ఎముకలు, కండరాలకు వయసుతో పాటే వాటిల్లే నష్టాన్ని కూడా ఇది తగ్గిస్తుంది. దీనివల్ల గుండె కండరాలు, ఊపిరితిత్తుల పనితీరు చాలా మెరుగుపడుతుంది. గతంలో మధుమేహ బాధితులకు ఏవైనా గాయాలు అయినప్పుడు, లేదా శస్త్రచికిత్సలు చేసినప్పుడు వారి చర్మం త్వరగా కోలుకునేందుకు వీలుగా ఇలాంటి చికిత్సలు సూచించేవారు. కానీ, ఇప్పుడు సంపూర్ణ ఆరోగ్యవంతులకు కూడా ఈ చికిత్స వల్ల చర్మంతో పాటు శరీరంలోని కణాలన్నింటికీ కూడా ఎనలేని ప్రయోజనం చేకూరుతుంది.

# ఇంత త్వరాగానే ప్రజల్లో వ్యతిరేకత చవి చూస్తున్న, సి.ఎం, రేవంత్ రెడ్డి మాత్రమే

**భారతజాతీయ లోక్ దళ్, టీ.జి. అధ్యక్షులు. పుల్లూరు.**

హైదరాబాద్ / మేజర్ న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, సహా దేశం లో అనతి కాలంలోనే ప్రజల నుండి బహాటంగా వ్యతిరేక తను ఎదుర్కొంటున్న తెలంగాణ రాష్ట్ర. ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయారని, భారత జాతీయ లోక్ దళ్ పార్టీ, జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. పుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు ఏద్దేవా చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి స్వయంగా ఇచ్చిన 6 హామీల అమలు నత్త నడకన సాగుతుంటే, ప్రజల ద్రుష్టి మరల్చడానికి ప్రతిపక్ష పార్టీల పై నిందలు వేస్తూ, గిట్టని వారిపై, హైడ్రా పేరుతో బెదిరిస్తూ, నోటీసులు ఇవ్వకుండానే వారి ఆస్తులను ధ్వసం చేస్తున్న ముఖ్యమంత్రి, రైతు ఋణ మాఫీ, రైతు బంధు, ఉచిత విద్యుత్తు, ఎస్సి, ఎస్టీ, బీసీ ఉపాధి రుణాలేమాయ్యాయని పుల్లూరు విమర్చించారు. గత ప్రభుత్వం ప్రకటించిన ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, తన స్వంత ఎజెండా ప్రకారం నిరుద్యోగుల ఉద్యోగ నియామకాలు ఎప్పుడు జరుపుతారో సి ఎం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ జనాభా లెక్కలు తప్పుల తడక, ఎస్సి లమధ్య అఘాదాన్ని పెంచి వారి హక్కులను ప్రశ్నించకుండా ఒక వ్యూహం?? ప్రకారం ప్రభుత్వం నడుపుతున్నారని పుల్లూరు ఎండగట్టారు.

# 23న భాగ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ జిల్లా భాగ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని స్కూల్ కరస్పాండెంట్ ఎం. శ్రీలతా గౌతమ్, ప్రధానోపాధ్యాయురాలు రత్నమేరి తెలిపారు. చాదర్ ఘాట్ లోని తమ స్కూల్ ప్రక్కనే ఉన్న విక్టరీ ప్లేగ్రౌండ్లో ఈ ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని, సుమారు 1000 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యే అవకాశం ఉందని, ఉదయం 10 గంటలకు జ్యోతి ప్రజ్వలన, వేద పఠనంతో ప్రముఖుల ప్రసంగాలు ప్రారంభమవుతాయని, ముఖ్యఅతిథిగా తెలుగు విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ఆవుల మంజులత పాల్గొంటారని గురువారం బషీర్ బాగ్ లో జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు.సాయంత్రం 3 గంటల నుంచి కల్చరల్ కార్యక్రమాలు జరుగుతాయని వారు వివరించారు.

# ఆర్ట్ థెరపీతో క్యాన్సర్ రోగుల జీవితాల్లో వెలుగులు, స్టార్ క్యాన్సర్ సెంటర్




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): స్టార్ హాస్పిటల్స్, నానక్రామ్గూడా యూనిట్లోని స్టార్ క్యాన్సర్ సెంటర్ క్యాన్సర్ రోగుల కోసం ఒక ప్రేరణాత్మక ఆర్ట్ థెరపీ సెషన్ నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా క్యాన్సర్ బాధితులకు వైద్య చికిత్సతో పాటు మానసిక మరియు భావోద్వేగ పరమైన ఉల్లాసాన్ని అందించడంతోపాటు, సానుకూల దృఎక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. క్యాన్సర్ చికిత్స కేవలం మందులతో మాత్రమే పరిమితం కాకుండా, ఒక జీవిత ప్రయాణంగా ఉంటుంది. రోగులు వైద్యులు, నర్సులతో సమయం గడిపే ప్రక్రియలో, వైద్యం కన్నా లోతైన అనుబంధాన్ని ఏర్పరుచుకుంటారు. స్టార్ క్యాన్సర్ సెంటర్ దీనిని దృఎష్టిలో పెట్టుకుని, వైద్య చికిత్సతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా సమానంగా ప్రాముఖ్యతనిస్తుంది. ఈ ఆర్ట్ థెరపీ సెషన్ ద్వారా, రోగులకు ధైర్యాన్ని, ప్రేరణను అందించి, కోలుకునే మార్గాన్ని మరింత బలంగా చేస్తోంది. ఈ సందర్భంగా స్టార్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్, హెడ్, మెడికల్ ఆంకాలజీ డా. సాయినాథ్ బి మాట్లాడుతూ, క్యాన్సర్ చికిత్స అనేది కేవలం వ్యాధిని నయం చేయడం మాత్రమే కాదు, వ్యక్తిని సంపూర్ణంగా చూడటం ముఖ్యం. మానసిక ఆరోగ్యం, సానుకూల వాతావరణం రోగుల కోలుకునే మార్గాన్ని వేగవంతం చేస్తాయి. ఆర్ట్ థెరపీ రోగులకు ఒక సృఎజనాత్మక ఆవిష్కరణ ను అందిస్తూ,వారిలో ధైర్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు. స్టార్ హాస్పిటల్స్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్, సర్జికల్ ఆంకాలజీ డా. విపిన్ మాట్లాడుతూ,క్యాన్సర్ రోగుల ప్రయాణం శారీరకంగా, భావోద్వేగ పరంగా క్లిష్టమైనది. వైద్య చికిత్సలతో పాటు ఇలాంటి ఆర్ట్ థెరపీ ద్వారా మేము రోగులకు మరింత బలాన్ని, ధైర్యాన్ని అందించాలనుకుంటున్నామని అన్నారు.స్టార్ క్యాన్సర్ సెంటర్ కేవలం వైద్య చికిత్సలకే పరిమితం కాకుండా, రోగుల మానసిక ఆరోగ్యాన్ని కూడా సమగ్రంగా చూసేందుకు కట్టుబడి ఉంది. ఈ ఆర్ట్ థెరపీ సెషన్ క్యాన్సర్ రోగులకు నూతన జీవం పోసేందుకు, వారి జీవిత ప్రయాణాన్ని మరింత మానవీయంగా మార్చేందుకు చేసిన ఒక ప్రయత్నం. మరిన్ని వివరాల కోసం;మీరు అందించాలనుకున్న సంప్రదింపు వివరాలు: 9849020296

# ఛత్రపతి శివాజీ బస్ ఛాంపియన్‌షిప్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న దేవర వంశీ




అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః కార్వాన్ తాళ్ళగడ్డలోని రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ బస్ ఛాంపియన్‌షిప్ రెజ్లింగ్ ఆట ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్మూర్ ఏమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి,బి.జె.పి.స్పోక్స్‌మెన్ బండారు విజయలక్ష్మి,బి.జె.పి.గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు ముఖ్య అతిథులచేతులమీదుగా మెమోంటో,అవార్డులను అందజేశారు.

# వరల్డ్ కరాటే ఫెడరేషన్ జడ్జిగా ఎన్నికైన సయ్యద్ ఇఫ్తేకార్ హుస్సేన్‌కు నియామక పత్రం అందజేత




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వరల్డ్ కరాటే ఫెడరేషన్ జడ్జిగా సయ్యద్ ఇఫ్తెకార్ హుస్సేన్ శుక్రవారం ఏకగ్రీవంగా ఏన్నికయ్యారు. ఈ మేరకు యు.ఏ.ఈ. కన్‌సర్డ్ హోటల్‌లో వరల్డ్ కరాటే ఫెడరేషన్ కమిటీ జడ్జి పరీక్షలో పాల్గొని ఏకగ్రీవంగా సయ్యద్ ఇఫ్తెకార్ హుస్సేన్ ఏన్నికయ్యారు. అనంతరం షిహన్ సయ్యద్ ఇఫ్తెకార్ హుస్సేన్ మాట్లాడుతూ కరాటే ఇండియా ఆర్గనైజేషన్ అధ్యక్షులు వంశీ భరత్ ,ప్రధాన కార్యదర్శి షిహన్ సంజీవి ఝాంగ్రా,టి.ఎస్.కె.డి.ఏ.అధ్యక్షులు మహేష్ గౌడ్,షిహన్ డి. విజయ్‌కుమార్ విజయం సాధించినట్లు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# ట్రేడ్ లైసెన్స్‌లను రెన్యూవల్-కొత్త లైసెన్స్‌లద్వారా రూ.2.41కోట్ల పన్నుల వసూలు-ఎ.ఎం.హెచ్.ఓ.డా. వెంకటరమణ



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః గోషామహల్ బల్దియా అబిడ్స్ సర్కిల్-14 పరిధిలో ఇప్పటివరకు ట్రేడ్ లైసెన్స్‌ద్వారా కొత్త లైసెన్స్‌తోపాటు,లైసెన్స్‌ల రెన్యూవల్‌ద్వారా బల్దియాకు రెండుకోట్ల 41 లక్షల రూపాయలు పన్నుల రూపంలో బల్దియా ఖజానాకు చేర్పించడం జరిగిందని బల్దియా సర్కిల్-14 ఎ.ఎం.హెచ్.ఓ. డా. వెంకటరమణ తెలిపారు. గురువారం ఆయన "మేజర్‌న్యూస్"తో మాట్లాడుతూ సర్కిల్-14లో ఇప్పటివరకు 5,967 ట్రేడ్ లైసెన్స్‌ల జారీద్వారా బల్దియాకు రెండు కోట్ల 41లక్షల పన్నుల రూపంలో ఖజానాలో జమచేయడం జరిగిందన్నారు. బల్దియా కమీషనర్ ఆదేశాలమేరకు 31 జనవరిలోపు ఏవరివద్ద ఏలాంటి పెనాల్టీ లేకుండా టాక్స్‌ను వసూలు చేయడం జరిగిందని, ఫిబ్రవరి నెలనుంచి ఏవరైతే ట్రేడ్ లైసెన్స్ ట్యాక్స్ డబ్బులు బకాయి ఉన్నారో,వారందరు పెనాల్టీతో డబ్బులు కట్టవల్సి ఉంటుందన్నారు. సర్కిల్-14 పరిధిలో నేటికి ఏవరైనా ద్రుకాణాదారులు,సంస్థలవారు,కర్మానాలు ఇతర వ్యాపార లావాదేవీలు కొనసాగించే వ్యాపారులు తప్పని సరిగ్గా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, లైసెన్స్‌నుసైతం తప్పకుండా ప్రతి ఏడాది రెన్యూవల్ చేసుకోల్సిందేనని ఎ.ఎం.హెచ్.ఓ. డా. వెంకటరమణ తెలిపారు. ఏవరైనా దుకాణాదారులు ట్రేడ్ లైసెన్స్ డబ్బులు చెల్లించకపోతే, అదనంగా పెనాల్టీ పడుతుందని, కొత్తగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలన్నవారు,అబిడ్స్ చౌరస్తాలోని బల్దియా బిల్డింగ్‌లోగల తమ సర్కిల్ -14 ఏ.ఎం.హెచ్.ఓ. కార్యాలయాన్ని సందర్శించాలన్నారు.

# టిఎన్‌జిఓస్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ సెంట్రల్ ఫోరం సంయుక్త కార్యదర్శిగా కె. సుదర్శన్ ఎన్నిక



సిటీ బ్యూరో, మేజర్ న్యూస్ః టిఎన్‌జిఓస్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ సెంట్రల్ ఫోరం సంయుక్త కార్యదర్శిగా కన్యారాజు సుదర్శన్ ఏన్నికయ్యారు. ఈమేరకు బుధవారం సాయంత్రం నాంపల్లి గాంధీ భవన్ ప్రక్కనగల టి.ఎన్.జి.ఓస్ సెంట్రల్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్)ల చేతులమీదుగా ఏన్నిక నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం కన్యారాజు సుదర్శన్ గురువారం ఆసిఫ్‌నగర్‌లో "మేజర్‌న్యూస్"తో మాట్లాడుతూ తనపట్ల ఎంతో నమ్మకం ఉంచి, తనకు సెంట్రల్ ఫోరంలో సంయుక్త కార్యదర్శిగా నియమించడంలో ఎంతో సహకారం అందించిన సెంట్రల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం. హుస్సేనీ,స్కూల్ ఏడ్యుకేషన్ డిపార్టుమెంట్ సెంట్రల్ ఫోరం అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,ఫోరం కార్యదర్శి ఎం.డి. ఫక్రుద్దీన్ అహ్మద్‌కు,ఉపాధ్యక్షులు ఎం. భాస్కర్‌కు సెంట్రల్ యూనియన్ కార్యవర్గంకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కె. సుదర్శన్ తెలిపారు.



కాప్రా,మేజర్ న్యూస్..మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ కు చెందిన షణ్ముక్ అనే నిరుపేద అనార్యోగ బాధితునికి సైనిక్ పురి లోని క్యాంపు కార్యాలయంలో డివిజన్ కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రెండు లక్షల రూపాయల ఎల్ఓసి లెటర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్,ప్రభాకర్ రెడ్డి,జిట్టా కిషోర్,నిరంజన్ చారి,దండెం నరేందర్ పాల్గోన్నారు.

# బస్తీ దవాఖానాలను ఆకస్మికంగా సందర్శించిన డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. జె. వెంకటి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలోని అన్ని బస్తీ దవాఖానాలు నిర్ణీత పనివేళల్లో పనిచేసి,బయటి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని,దవాఖానాల్లో సిబ్బందికూడ పూర్తిగా రోగులకు అందుబాటులో ఉండాలని హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జె. వెంకటి సూచించారు. గురువారం డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా.జె. వెంకటి నగరంలోని పలు బస్తీ దవాఖానాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సదర్భంగా శ్యామ్‌లాల్ బిల్డింగ్,పౌల్‌దాస్‌లలోనున్న బస్తీ దవాఖానాలను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి వైద్య సిబ్బందిని రోగులకు అందిస్తున్న వైద్య సేవలు,చికిత్సలు,వసతులు,మందుల నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. మెడికల్ ఆఫీసర్,సిబ్బంది నిర్వహిస్తున్న రికార్డులనుకూడ పరిశీలించారు. అందించిన సేవలను ఏప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. బస్తీ దవాఖానాల పరిసరాలను నిత్యం పరిశుభ్రంగాంచి,పారిశుధ్యంను పూర్తిగా మెరుగుపరుచుకోవాలన్నారు.

# వనస్థలిలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**శ్రీ కృష్ణనగర్ కాలనీలో భారా ర్యాలీ**

**పరిపాలనా నైపుణ్యానికి ప్రసిద్ధి ఛత్రపతి**

**వనస్థలిపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మా యాదవ్**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహింధూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మయాదవ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి వనస్థలిపురంలో భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రీ కృష్ణనగర్ కాలనీ యూత్ సభ్యులు గణేష్, అజయ్‌లు శ్రీ కృష్ణ నగర్ నుంచి చింతల్‌కుంట చెక్ పోస్టువరకు ర్యాలీ నిర్వహించి శివాజీ మహారాజ్ వీరత్వం, సమాజ హితం చేసిన పోరాట పటిమను నినదించారు. ర్యాలీ సందర్భంగా కుట్ల నర్సింహ్మయాదవ్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఒక దార్శనిక యోధుడు అని, నైతిక చుతురత, పరిపాలనా నైపుణ్యానికి ప్రసిద్దిచెందిన ఆయలన బలమైన, స్వావలంబన పాలనా వ్యవస్థకు పునాది వేశారని తెలిపారు. ఈ ర్యాలీలో వెంకటేష్, దుర్గేష్, బబ్లు, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆరు రోజులపాటు అక్రమ ఇసుక రవాణాపై స్పెషల్ డ్రైవ్ పూర్తి-కమీషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ,నగరంలో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వారిపై కొరఢా ఝులిపించాలని ఆదేశించడంతో, తమ పోలీసులు హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై ఈనెల 14వ తేదినుంచి 19వ తేదివరకు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో .మొత్తం 26 కేసునలు నమోదు చేయడం జరిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న 8 లారీలను సీజ్ చేయడంతో 57 మందిని అరెస్టు చేయడంతోపాటు అక్రమంగా రవాణా చేస్తున్న 1196 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకున్నట్లు నగర పోలీస్ కమీషనర్ తెలిపారు. హైదరాబాద్ సిటీ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణకు పూర్తిగా కట్టుబడి ఉంన్నారన,ఇ అనధికారికంగా ఇసుకను రవాణాతో సహా చట్ట విరుద్ధమైన కార్యకలాపాలపైకూడ కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఏదైనా అనుమానస్పద కార్యకలాపాలు జరిగితే సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు లేదా నగర పోలీస్ కమీషనర్ కార్యాలయానికి తగిన సమాచారం అందించాలని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ కోరారు.

# ఢిల్లీ సీఎం రేఖ గుప్తాకు అభినందనలు

## రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి



- విద్యార్థి రాజకీయాల్లో చురుకైన పాత్ర
- ఆర్ఎస్ఎస్‌లో గుర్తింపు గల నేత
- క్రమశిక్షణ, పరిపాలనాదక్షత రేఖ గుప్తా సొంతం
- బిజెపి పాలనలో ఢిల్లీ రూపురేఖలు మారుతాయి
- రేఖ గుప్తాను సీఎం ప్రకటించిన అధిష్టానానికి ధన్యవాదములు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: దేశ రాజధాని ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖ గుప్తా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి హర్షం వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఎట్టకేలకు 27 ఏళ్ల తర్వాత బీజేపీ ప్రభుత్వం తిరిగి కొలువుదీరిందని ఇది అభినందించదగ్గ విషయం అన్నారు.విద్యార్థి నాయకురాలి నుండి అనుభవజ్ఞురాలైన రాజకీయ నాయకురాలిగా రేఖ గుప్తా ప్రయాణం ప్రజా సేవ పట్ల ఆమెకున్న నిబద్ధతను ప్రదర్శిస్తుంది. ఉత్తర ఢిల్లీ మాజీ మేయర్ మరియు బిజెపి కీలక వ్యూహకర్త అయిన ఆమె 2025లో నిర్ణయాత్మక విజయాన్ని సాధించింది. పాలన, మహిళా సాధికారత మరియు విద్యపై ఆమె దృష్టి సారించి, ఢిల్లీ రాజకీయ దృశ్యాన్ని రూపొందించే బలమైన నాయకురాలిగా ఆమె ఉద్భవించిందన్నారు. తన కళాశాల విద్యార్థి రాజకీయాల్లో చురుకుగా పాల్గొనడంతో ఆమె రాజకీయ జీవితం ప్రారంభమైంది.1996-1997లో ఆమె ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం (డి యు ఎస్ యు) అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారని, అక్కడ ఆమె విద్యార్థుల సంక్షేమం యువత సాధికారతపై దృష్టి సారించిందన్నారు. ప్రజా సేవ పట్ల ఆమెకున్న దీర్ఘకాల నిబద్ధతకు ఇది నాంది అని పేర్కొన్నారు. విద్యార్థి రాజకీయాల్లో సైతం తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. ఆమె 2007 లో ఉత్తరి పితంపుర (వార్డ్ 54) నుండి కౌన్సిలర్గా ఎన్నికయ్యారని అన్నారు. 2012లో తిరిగి ఎన్నికయ్యారనీ, కౌన్సిలర్గా పనిచేయడం వల్ల ఆమె స్థానిక సమస్యలను పరిష్కరించి, సమాజ అభివృఎద్ధి కార్యకలాపాలను అమలు చేయ గలిగారన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్త బిజెపిలో వివిధ కీలక పాత్రల్లో ఉన్నారని తెలిపారు. ఆమె బిజెపి ఢిల్లీ రాష్ట్ర విభాగానికి ప్రధాన కార్యదర్శిగా ఉన్నారని, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా కొనసాగుతున్నారన్నారు. అదేవిధంగా మహిళా సాధికారత మరియు సామాజిక కారణాలతో వ్యవహరించే బిజెపి మహిళా మోర్చాతో ఆమె చురుకుగా పనిచేశారు. తాజా 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో , ఆమె షాలిమార్ బాగ్ స్థానం నుండి ఆప్ అభ్యర్థి వందన కుమారిని 29,595 ఓట్ల మెజారిటీతో ఓడించిందన్నారు.ఉత్తర ఢిల్లీలో మేయర్గా గతంలో అనుభవం ఉన్న గుప్తా, ముఖ్యమంత్రి పదవికి తన అభ్యర్థిత్వాన్ని మెరుగుపరుచుకోవడానికి అపారమైన పరిపాలనా నైపుణ్యాన్ని కలిగి ఉన్నారన్నారు. ఆమె తన ఉద్యోగ సంవత్సరాల్లో సమాజ అభివృఎద్ధి, మహిళా సాధికారత విద్యా సంస్కరణల పట్ల నిబద్ధతను కలిగి పని చేశారని, ప్రజలకు సేవలు అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషించిందని చెన్నమనేని స్రవంతి అన్నారు.మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ, కపిల్ మిశ్రా, ఆశిష్ సూద్, మంజీందర్ సింగ్ సిర్సా, పంకజ్ కుమార్ సింగ్, రవీందర్ ఇంద్రజ్ లకు సైతం అభినందనలు తెలిపారు.

## టీఎన్జీవోస్ స్కూల్ ఎడ్యుకేషన్ సెంట్రల్ ఫోరం అధ్యక్షులుగా కె.ఆర్.రాజ్‌కుమార్ ఎన్నిక



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః టీఎన్జీవోస్ స్కూల్ ఏడ్యుకేషన్ సెంట్రల్ ఫోరం అధ్యక్షులుగా కె.ఆర్.రాజ్‌కుమార్,కార్యదర్శిగా మహ్మద్ ఫక్రుద్దీన్‌తోపాటు మరో 34 మందితోకల్సి నూతన కార్యవర్గం ఏర్పాటు అయింది. ఈ మేరకు బుధవారం టి.ఎన్.జి.ఓస్. కేంద్ర సంఘం కార్యాలయంలో నూతన రాష్ట్ర కార్యవర్గంలో ఏన్నికయిన వారికి టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్)ల చేతులమీదుగా నియామక పత్రాలను అందుకున్నారు. నూతనంగా ఏర్పాటు అయిన ఈ ఫోరం ప్రధానంగా విద్యా శాఖకు సంబంధించిన ఉద్యోగులు,ఇతర సమస్యల పరిష్కారానికి టిఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ ఫోరం కీలక పాత్రను పోషిస్తుందని,ఈ సెంట్రల్ ఫోరంలో అన్ని జిల్లాలకు చెందిన ఉద్యోగులకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తూ, మొత్తం 34 మందితోకల్సి కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని టి.ఎన్.జి.ఓ. సెంట్రల్ యూనియన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు తెలిపారు. ఈ ఏన్నికలకు, ఏన్నికల అధికారిగా సంఘం సెంట్రల్ యూనియన్ ఉపాధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి వ్యవహారించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు టి.ఎన్.జి.ఓస సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్) చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేసి, నూతన ఫోరంకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మారం జగదీశ్వర్,డా. ముజీబ్‌హుస్సేనీతోపాటు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్,స్కూల్ ఏడ్యుకేషన్ స్టేట్ ఫోరం అధ్యక్ష,కార్యదర్శుల ఆధ్వర్యంలో పూలబోకే అందజేసి,వారిని ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర ఫోరం అధ్య?క్ష,కార్యదర్శులు అయిన కె.ఆర్.రాజ్‌కుమార్, మహ్మద్ ఫక్రుద్దీన్‌లు మాట్లాడుతూ సెంట్రల్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు మారం జగదీశ్వర్,ఎస్.ఎం.హుస్సేనీలకు,రాష్ట్ర కార్యవర్గానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ. ప్రెసిడెంట్ సత్యనారాయణ, శ్రీలత,కౌసర్,అక్బర్ హుస్సేన్, జుబేర్,నుమాన్, అనిల్,పరమేష్ దామోదర్, గౌస్,ఇస్మాయిల్,అమీర్, షుజా,కృష్ణ, ఇస్మాయిల్, షాబుద్దీన్,రాజు,రాజేశ్వర్,రవి తదితరులు పాల్గొన్నారు.

**నూతనంగా ఏర్పాటు అయిన సెంట్రల్ ఫోరం కార్యవర్గం పేర్లు - .పదవి హోదాల వివరాలు.....**

టి.ఎన్.జి.ఓస స్కూల్ ఏడ్యుకేషన్ డిపార్టుమెంట్ సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా కె.ఆర్. రాజ్‌కుమార్,కార్యదర్శిగా ఎం.డి. ఫక్రుద్దీన్, అహ్మద్,అసోసియేట్ ప్రెసిడెంట్‌గా దేవేందర్‌కుమార్,భరత్,కోశాధికారిగా పవన్‌బాబు, ఉపాధ్యక్షులుగా ఎం. భాస్కర్,ఆర్. ఆశోక్,కె. శ్రీనివాసులు, మహ్మద్ ముజాహిద్,ఈ . రాజేశ్వరి,సంయుక్త కార్యదర్శులుగా వేణుకుమార్,రమేష్,కె. సుదర్శన్,శ్రీనివాస్‌బాబు,ఆర్గనైజింగ్ సెక్రెటరిలుగా శ్రీపాదరావు,ఆర్. శివ, కె. శ్రీనివాస్,శేఖర్,పబ్లిసిటీ సెక్రెటరిలుగా దిలీప్‌కుమార్ యాదవ్,తుషార్ క్రాంతి సర్కార్,ఫెరోజ్ అహ్మద్,అరుణ్‌జ్యోతి,కల్చరల్ సెక్రెటరిగా ఎన్.శ్రీనివాస్, ఎస్. రాకేష్, యు. వినయ్, సయ్యద్ అఖిలుద్దీన్, కార్యవర్గ సభ్యులుగా ఎస్.బి. శ్రీనివాస్, పి.సుకేష్‌కుమార్, ఎస్.కె.జిలానీ, యోగేందర్‌కుమార్,దుర్గా ప్రసాద్‌లు ఏన్నికయ్యారు. రాజ్‌కుమార్,శివరాజ్, వి. ప్రశాంత్‌కుమార్‌లుకూడ ఏకగ్రీవంగా ఏన్నికయ్యారు.

## మహేష్ బ్యాంకు చార్మినార్ బ్రాంచ్‌లో ఏ.టి.ఎం. మిషన్‌ను ప్రారంభించిన వైస్ చైర్మన్ లక్ష్మినారాయణ రాఠి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃఆంధ్రప్రదేశ్ మహేష్ః కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని చార్మినార్ బ్రాంచ్ ప్రాంగణంలో నూతనంగా ఏ.టి.ఎం. మిషన్‌ను బ్యాంకు వైస్ చైర్మన్ లక్ష్మినారాయణ రాఠి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం లక్ష్మినారాయణ రాఠి మాట్లాడుతూ తమ బ్యాంకు నాలుగు రాష్ట్రాల్లో శాఖలను విస్తరించి ఉందని,మొత్తం 45 బ్రాంచ్‌లు పనిచేస్తున్నాయన్నారు. మహేష్ బ్యాంకు రూ.2,640 కోట్ల టర్నోవర్‌తో వ్యాపార లావాదేవీలు కొనసాగుతున్నాయన్నారు. తమ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమేగాక,వారి పెట్టుబడి డబ్బులకు తమ బ్యాంకు పూర్తి భద్రత,భరోసాను ఇవ్వడంలో ప్రత్యేకతను చాటుకుందన్నారు. ఈ కార్యక్రమంలో రాంనారాయణ భోగాకూడ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ప్రతినిధులు, చార్మినార్ బ్రాంచ్ బ్యాంకు మేనేజర్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగిన ఆర్ట్ గ్యాలరీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నాంపల్లి ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏగ్జిబిషన్ సోసైటీ ఆధ్వర్యంలో గురువారం ఆర్ట్ గ్యాలరీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోసైటీ ప్రతినిధులు రాష్ట్ర గవర్నర్‌కు ప్రత్యేకంగా ఘన స్వాగతం పలికారు. ఇదిలా ఉండగా, నాంపల్లి ఏగ్జిబిషన్ గ్రౌండ్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విచ్చేస్తున్న సమాచారం లభించడంతో, ముందు జాగ్రత్త చర్యగా బల్దియా గోషామహల్ సర్కిల్-14 ఏ.ఎం.హెచ్.ఓ. డా. వెంకటరమణ ఆధ్వర్యంలో తమ పారిశుధ్య సిబ్బందిచేత ఏగ్జిబిషన్ పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేశారు.

## 22న 'శివభక్తి సుధ':'సాహితీ జిగీష! డా.పులిగడ్డ విజయలక్ష్మి



ముషీరాబాద్,మేజర్న్యూస్ః ఈనెల 22న సాయంత్రం 5గంటలకు నల్లకుంట శంకర మఠంలో 'శివభక్తిసుధ' శీర్షికన ఆధ్యాత్మిక ప్రసంగ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నారు. మహాశి వరాత్రిని పురస్కరిం చుకుని 'సాహితీ జిగీష' సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్ష ,కార్యదర్శులు బండారు పల్లి రామచంద్రరావు, డా.పులి గడ్డ విజయలక్ష్మి ,ఉపాధ్యక్షులు రఘుశ్రీ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈమేరకు వారు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రాచీన కవులు సాహిత్యంలో శివరాత్రి వైభవంపై ఉన్న అంశాలను సాహతీవేత్తలు తమ ప్రసంగాల్లో వివరిస్తారని తెలిపారు. డా.మహంతయ్య(పాల్కుర్కి సోమనాధుడు సాహిత్యం), ఆచార్య సాగి కమలాకరశర్మ(శ్రీనాథుడు సాహిత్యం), డా.పి.లలిత వాణి(ధూర్జటి సాహిత్యం)-ప్రసంగిస్తారు. డా.కేవీ రమణాచారి ఐఏఎస్(రి) ముఖ్యఅతిథిగా హాజరవుతారు.సాహితీవేత్తలు డా.ఓలేటి పార్వతీశం, ఆచార్య టి.గౌరీశంకర్, ఎం.దత్తాత్రేయ శర్మలు అతిథులుగా పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు.

# కొత్త వృద్ధి అవకాశాలను తెరవడంలో సహాయపడుతున్న జస్ట్‌డయల్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఓరుగ ల్లు(ఏకశిల) నగరం అని కూడా పిలువబడే వరంగల్, తె లం గా ణ లో ని చారిత్రాత్మక సాంస్కృతికంగా మహో న్నత నగరం. వరంగల్ జిల్లా ప్రధాన కార్యాలయంగా, వెయ్యి స్తంభాల గుడి, వరంగల్ కోట వంటి పురాతన మైలురాళ్ల కారణంగా ఇది అపారమైన ప్రాము ఖ్యతను కలిగి ఉంది, ప్రతి సంవత్సరం అనేక మంది సందర్శకులను ఆకర్షిస్తుంది. ఈ ప్రాంతంలో వ్యవసాయం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది, వరి సాగు ప్రాథమిక వృత్తిగా కొనసాగుతుంది. ప్రధాన ఎగుమతి దోహదకారిగా నిలుస్తుంది. చారిత్రాత్మకంగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నప్పటికీ, వరంగల్ ఇప్పుడు అభివృద్ధికి కొత్త అవకాశాలను చూస్తోంది, డిజిటల్ పరివర్తనకు మార్గం సుగమం చేస్తుంది. ఈ అభివృద్ధి చెందుతున్న ప్రకృతి దృశ్యం మధ్య, వరంగల్లోని వ్యాపారాలు డిజిటల్ అవకాశాలను స్వీకరించడానికి, వృద్ధిని సాధించడానికి జస్టయల్ సహాయం చేస్తోంది. స్థానిక సంస్థలు కస్టమర్లతో కనెక్ట్ అవ్వడానికి, వారికి ఎక్కువ దృశ్యమానతను నిజమైన లీడ్లకు అవకాశాలను అందించడానికి ఈ వేదిక సజావుగా మార్గాన్ని అందిస్తుంది. సాంప్రదాయ భౌగోళిక కార్యాచరణ పరిమితులకు మించి వ్యాపారాలు విస్తరించడానికి వీలు కల్పించడం ద్వారా, జస్టయల్ అభివృద్ధి విజయానికి కొత్త మార్గాలను అన్వేషించడానికి ఎంఎస్ఎంఈ రంగాన్ని శక్తివంతం చేస్తుంది. హనుమకొండ లోని గంపా సందీప్ న్యూరో కేర్లో కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ అయిన గంపా సందీప్, జస్టయల్ తన ప్రాక్టీస్ను ఎలా మార్చేసిందో పంచుకున్నారు. ఆయన మాట్లాడుతూ, నేను 2018 నుండి జస్టయల్ క్లయింట్గా ఉన్నాను, రూ. 12,000 విలువైన ప్యాకేజీతో ప్రారంభించి, ఇప్పుడు 2025లో అగ్ర స్థానానికి రూ. 50,000 పెట్టుబడి పెడుతున్నాను. లీడ్ల క్రమంగా పెరిగాయి, ప్రారంభంలో 10% నుండి ఇప్పుడు 40%కి పెరిగాయి. జస్టయల్ అందించే సేవలు ప్రశంసనీయం, ఈ బృందం వెంటనే సమస్యలను పరిష్కరిస్తుంది. శోధన ఫలితాల్లో మా పేరు ప్రముఖంగా కనిపించడంతో రోగులు మాతో సులభంగా కనెక్ట్ అవ్వగలరు. మెరుగైన దృశ్యమానత చేరువ కోసం నేను జస్టయల్ను వైద్య సమాజానికి గట్టిగా సిఫార్సు చేస్తున్నా అన్నారు. జస్టయల్ యొక్క బలమైన ప్లాట్ఫామ్ వ్యాపారాలు ఎక్కువ మంది కస్టమర్ లను చేరుకోవడమే కాకుండా మృదువైన కార్యకలాపాల కోసం కమ్యూనికేషన్ మార్గాలను బలోపేతం చేయడానికి కూడా అనుమతిస్తుంది. చరణ్ ప్యాకర్స్, మూవర్స్ను ప్రాతినిధ్యం వహిస్తున్న వెంకట్ రెడ్డి, తమ వ్యాపార విస్తరణలో జస్టయల్ పాత్రను వెల్లడించారు. నేను 20 సంవత్సరాలుగా ప్యాకర్స్, మూవర్స్ పరిశ్రమలో ఉన్నాను. జస్టయల్తో 10 సంవత్సరాలుగా అనుబంధం కలిగి ఉన్నాను, సంవత్సరానికి రూ. 6,000 ప్రాథమిక ప్రణాళికతో ప్రారంభించాను. నేడు, నేను వరంగల్ బ్రాంచ్ కోసం సంవత్సరానికి రూ. 65,000 మా కొత్త కరీంనగర్ బ్రాంచ్ కోసం రూ. 48,000 పెట్టుబడి పెడుతున్నాను. జస్టయల్ అందించే సేవ చాలా ప్రశంసనీయం, వారి మద్దతు మేము అభివృద్ధి చెందడానికి సహాయపడింది. వారి నిరంతర సహాయంతో, మేము తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ చివరికి భారతదేశం అంతటా విస్తృతంగా విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన పంచుకున్నారు. స్థిరమైన లీడ్లను సృష్టించడం ద్వారా కొత్త ప్రాంతాలలో ఎక్కువ కనబడేలా చేయటం ద్వారా, వ్యాపారాలు వరంగల్ దాటి కార్యకలాపాలను నమ్మకంగా విస్తరించడానికి జస్టయల్ వీలు కల్పిస్తుంది.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులంతా తరలిరావాలి

★బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్లు ఆవిష్కరించిన కాశివిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయకమిటీ సభ్యులు




మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలోని కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయంలో ప్రతియేటా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయకమిటి సభ్యులు తెలిపారు. ఈనెల 26న శివపార్వతుల కళ్యాణానికి మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాల భక్తులు, పార్టీలు, సంఘాలకు అతీతంగా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తరలివ చ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ మేరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి రూపొందించిన ప్రచార కరపత్రాలు, వాల్‌పోస్టర్లను గురువారం ఆలయ ప్రాంగణంలో ఆలయకమిటి సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సాయిబాబ శర్మ, ఆలయకమిటి సభ్యులు సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, దండు శ్రీనివాస్‌గౌడ్, కాస పర్వతాలు కురుమ, ఆకుతోట జగన్‌మోహన్‌గుప్త, ఆదిమల్ల గిరి, పిప్పల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ సీఎంగా రేఖగుప్తా ఎన్నిక పట్ల హర్షం

–బీజేపీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు –బీజేపీ సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్‌గుప్తా



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 20): దేశ రాజధాని ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా రేఖగుప్తా ఎన్నిక కావడం పట్ల చేవెళ్ల బీజేపీ సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్‌గుప్తా హర్షం వ్యక్తం చేశారు. గురువారం విలేకర్లతో మాట్లాడుతూ.... రాజకీయ కుటుంబంలో నుంచి కాకుండా వ్యవసాయ కుటుంబంలో పుట్టిన రేఖగుప్తా ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠం వరించడం ఎంతో సంతోషమని, బీజేపీలో ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందనే దానికి నిదర్శనం రేఖగుప్తా అని అన్నారు. బీజేపీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను పార్టీ ఎప్పుడు గుర్తుంచుకుంటుందని తెలిపారు. ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థుల సంఘం డీయూఎస్‌యూ అధ్యక్షురాలుగా పని చేసిందన్నారు. మూడుసార్లు కౌన్సిలర్‌గా, దక్షిణ ఢిల్లీ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్‌గా, 2022లో ఎన్సీడీ మేయర్ అభ్యర్థిగా బీజేపీ నిలబెట్టిందని, బీజేపీ మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలుగా, ఢిల్లీ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం సభ్యురాలుగా, అఖిల భారత విద్యార్థి పరిషత్ సభ్యురాలుగా రేఖగుప్తా రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించిందన్నారు. 2025 ఎన్నికల్లో రేఖగుప్తా 29595 ఓట్ల అత్యధిక మెజార్టీతో గెలుపొందిందని తెలిపారు. బీజేపీలో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, ఢిల్లీ 4వ మహిళా ముఖ్యమంత్రిగా రేఖగుప్తా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## బీజేఎంసీలో రక్తసిక్తమైన రహదారులు

రహదారులపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన సామాజిక కార్యకర్త నవీన్ ముదిరాజ్






గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ట్రావెల్స్ బస్సు బీభత్సం సృష్టించింది. బస్సు డ్రైవర్ మద్యం మత్తులో పలు వాహనాలను ఢీకొడుతూ వేగంగా బస్సును ముందుకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలో రహదారిపై ఉన్న వాహనాలను ఢీకొట్టుకుంటూ డివైడర్‌పై ఉన్న విద్యుత్ స్తంభానికి గుద్దుకుంటూ బస్సును ఆపాడు. ట్రావెల్స్ బస్సు డ్రైవర్ కారణంగా చాలా మంది ద్విచక్ర వాహనదారులు గాయాలపాలయ్యారు. దీంతో పాటు మధ్యాహ్నం కిస్మత్‌పూర్‌లోని రాక్ చర్చ్ రోడ్డులో ఇనుప చువ్వల లోడుతో వెళ్తున్న లారీ అతివేగంగా ద్విచక్ర వాహనదారుని ఢీకొట్టడంతో టైర్ల కిందకు వెళ్లిన ద్విచక్ర వాహనదారుడి రెండు చేతులు నుజ్జు నుజ్జు అయ్యాయి. గాయాలకు గురైన ద్విచక్ర వాహనదారుడిని ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.

## రైతులు ఋణంపై వడ్డీలు చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలి

పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 20): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా తీసుకున్న స్వల్పకాలిక ఋణాలపై వడ్డీలు చెల్లించి 2025 సంవత్సరానికి రెన్యువల్ చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్ర శేఖర్ తెలిపారు. గురు వారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ... 2024 చెల్లించ వల్సిన స్వల్పకాలిక పంట అప్పులు తీసుకున్న సభ్యులు కిస్తులను ఈ నెల 28 వరకు చెల్లించాలన్నారు. వాయిదా తేది దాటితే చట్టపరంగా చర్యలు తీసుకోబడుతాయని అన్నారు. సకాలంలో చెల్లించిన సభ్యులకు 3 శాతం వడ్డీ రాయితీ తిరిగి చెల్లించబడుతుందని, ఆఖరి తేది తర్వాత చెల్లిస్తే పంట ఋణాలపై 13.75 శాతం వడ్డీ వర్తిస్తుదని ఆయన పేర్కొన్నారు. 2025 సంవత్సరానికి సంబంధించిన వాయిదాలను మార్చి 15 లోపు చెల్లించవచ్చని, అటు తర్వాత చెల్లిస్తే అపరాధ వడ్డీ విధించబడుతుందని తెలిపారు. వడ్డీ రాయితీ పొందేందుకు అదనపు వడ్డీ భారం మోసుకోకుండా ఉండేందకు రైతులు నిర్ణీత గడువులోపల తమ ఋణాలను చెల్లించాలని చైర్మన్ కోరారు.

★వ్యవసాయ సహాకారం సంఘం 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాలకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం మరో 6 నెలలు పొడిగించినందుకు చైర్మన్ చంద్రశేఖర్ తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి

– రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20) : రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ నియోజకవర్గంలో భాగంగా బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్‌గా నియమించారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో సాయికృష్ణ గార్డెన్‌లో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంను నర్సపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల అంజిరెడ్డి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మండల, గ్రామ, డివిజన్ అధ్యక్షులతో, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్దిక సహాయం

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): కేశంపేట మండల కేంద్రానికి చెందిన గంజాయి జంగమ్మ అకాలమరణం చెందడంతో ఆ కుటుంబానికి దాతలు కొంత మేర అండగా నిలిచారు. జంగమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి రు. 5 వేలు, కేశంపేట గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గుండ్రాతి రమణ గౌడ్ రు.5 వేలు, తలసాని పవన్‌కుమార్ రెడ్డి రు. 3 వేలను జంగమ్మ కుటుంబసభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట గ్రామ మాజీ ఉప సర్పంచ్ దశరథ్, తిమ్మగళ్ల ఆంజనేయులు తదితరులున్నారు.

## రహదారులపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

– సామాజిక కార్యకర్త నవీన్ ముదిరాజ్

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కాళీ మందిర్ నుంచి హిమాయత్‌సాగర్, రాక్ చర్చ్ వెళ్లే రోడ్డు మార్గంలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని పలుమార్లు మున్సిపల్ అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పీడ్ బ్రేకర్లు లేని కారణంగా ప్రతినిత్యం వాహనదారులు అతివేగంతో వాహనాలు నడుపుతున్నారని వాటి కారణంగా ప్రతి రోజు ఏదో ఓ చోట ప్రమాదాలు జరుగుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని కోరారు.

## ఈ నెల 23న గురుకుల ప్రవేశ పరీక్ష

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): ఈ నెల 23 న విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు కమ్మదనం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విద్యుల్లత ప్రకటనలో తెలిపారు. కమ్మదనం గురుకుల పాఠశాలలో 5 వతరగతి ప్రవేశానికి విటిజిసెట్ పరీక్షను, అదేవిదంగా 6 నుండి 9 వతరగతి ప్రవే శాలకు బీఎల్‌విసెట్ పరీక్షలు ఉదయం 11 గంటల నుండి ఒంటి గంట వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్‌తో పాటు పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరుకోవాలని కోరారు.